

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం, 05 సెప్టెంబరు 2025

పేజీలు 13





# శ్యామ్ గోబెల్స్ పబ్లిసిటీ..

- పతాక శీర్షికన అబద్ధపు ప్రకటనలు సిగ్గుచేటు...
- మోసపూరిత ప్రాపగాండతో నిరుద్యోగులకు బురిడీ..
- దొంగ రాంకర్లను వెంటబెట్టుకొని హోమ్ మినిస్టర్ అభినందిస్తున్నట్టు ఫోటోలా..?
- ఏంటి నీ బరితెగింపు.. ఆధారపూరిత కథనాలతో నిజ స్వరూపాన్ని నిగ్గు తేలుస్తాం..

**ఏంటి నీ బరితెగింపు.. ఆధార పూరిత కథనాలతో మీ నిజస్వరూపాన్ని నిగ్గు తేలుస్తాం.. జస్ట్ వెయిట్..**

శ్యామ్ ఏంటి నీ బరితెగింపు. గోబెల్స్ ప్రచారంతో నిరుద్యోగులను మోసం చేయడమే కాకుండా హెూం మినిస్టర్ నే బురిడీ కొట్టిస్తావా..? ప్రభుత్వం తరపున డిఎస్సి కోచింగ్ కూడా అక్రమ మార్గంలో పొంది ఏ విధంగా దొంగ అడ్మిషన్లు చూపుతూ బిల్లులు పొందినది పొందుతున్నది, ఈ ప్రోగ్రాం లో ఫెయిల్ ఎలా ర్యాంకులు చూపుతున్నది ఈ వ్యవహారం అంతా ఆధారపూరితంగా మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.

**ఏపీ క్రైమ్ మేజర్ న్యూస్**




శ్యామ్ కోచింగ్ సెంటర్ చేసుకుంటున్న గోబెల్స్ పబ్లిసిటీ వారి చౌకబారు తెలివితేటలను బహిర్గతం చేస్తోంది. రాష్టంలో పేరెన్నికగన్న ఎన్నో అకాడమీలు కోచింగ్ సెంటర్లు ఉన్నాయి. అయితే వారెవ్వరికీ సాధ్యం కానట్టుగా శ్యామ్ ఇస్తున్న కనికట్టు కలరింగ్ చూస్తే ఎవరైనా ఔరా.అనాల్సిందే.




4 లో



## నేత్రదానంపై అపోహలు వద్దు...
## నేత్రదాన ప్రతిజ్ఞ చేయాలి..

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** సమాజంలోని ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన కలిగి ఉండాలని నేత్రదానంపై ఎలాంటి అపోహాలు పెంచుకోవద్దని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి. తెలిపారు. గురువారం ఉదయం అనంత పురంలోని ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ నేత్రదాన పక్షోత్సవాల కార్యక్రమాల నిర్వహణలో భాగంగా జిల్లా కలెక్టర్ ముఖ్యఅతి థిగా పాల్గొని అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విస్తృతస్థా యిలో నేత్రదానం పై అవగాహన కార్యక్రమం చేపట్టడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. నేత్రదానం పై ప్రతి ఒక్కరిలోనూ అవగాహన అవసరమని తెలిపారు. నేత్రదానం చేసి ఇతరులకు సహాయం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. అలాగే ఒక వ్యక్తి తన కళ్ళను దానం చేయడం ద్వారా చూడలేని మరొకరికి చూపుని కల్పించినట్లు అవుతుందని తమ కళ్ళను

మిగతా 3లో




## లాఠీ పదోన్నతి అధోగతిలో..
## ప్రమోషన్ రాని సిఐలు
# విఆర్ఎస్ బాట??

**అనంతపురం క్రైమ్. మేజర్ న్యూస్ :** 1995 ,1996,బ్యాచుకు చెందిన సీఐ,డీఎస్పీగా ప్రమోషన్ రాకపోవడంతో 13 రోజుల క్రితం విఆర్ ఎస్ కు అప్లై చేసినట్టు సమాచారం. రెండు నెలల క్రితం కొత్తచెరువుకు వచ్చినప్పుడు నారా లోకేష్ వద్దకు వెళ్లి ఈ సీఐలు తమకు న్యాయం చేయాలని ప్రమోషన్లకు సహకరిం చాలని విజ్ఞప్తి చేశారు. నారా లోకేష్ పూర్తి స్థాయిలో విచారణ చేస్తానని చెప్పినట్లు సమాచారం. అందరికీ ప్రమోషన్లు వస్తున్నాయని తమకు మాత్రం ప్రమోషన్లు రాకపోవడంపై

మిగతా 4లో




# ఆసుపత్రిలో గందరగోళం..

- బాధ్యతలు స్వీకరిస్తారా తప్పుకుంటారా అంటూ అనుమానం
- తాను అందరికంటే సీనియర్ తనను కాదని ఉత్తర్వులు ఎలా ఇస్తారంటూ మరో వైద్యుడు పేచి
- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సర్వత్ర విమర్శలు
- సూపరింటెండెంట్ వ్యవహారం గందరగోళం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గతంలో ఎన్నడూ లేని విధంగా గందరగోళమైన పరిస్థితి నెలకొంది. గత మూడు రోజుల క్రితం నూతన సూపరింటెండెంట్ ను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. నూతన సూపరింటెండెంట్ నియామకం అత్యంత గందరగోల పరిస్థితిలో సాగిందంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా నంద్యాలలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న మల్లీశ్వరిని కాదని తెరపైకి కేఎల్ సుబ్రహ్మణ్యం దర్శనం ఇచ్చారు. ఆయనను నియమిస్తూ ఏకంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. గత రెండు రోజుల క్రితం ఉదయం నుంచి సాయంత్రం వరకు మల్లీశ్వరి అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరిస్తారని వాట్సప్ లో పెద్ద ఎత్తున వార్తలు హల్చల్ చేశాయి. కానీ అనూహ్యంగా అనస్తీసియా ప్రొఫెసర్ ప్రస్తుతం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఆయనను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో ఒక్కసారిగా వ్యవహారం తీవ్ర చర్చనీ అంశమైంది. అయితే ఈ వ్యవహారంలో కొందరు చక్రం తిప్పారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మిగతా 3లో



## ముఖ్యమంత్రి బహిరంగ సభకు
# పెద్ద ఎత్తున తరలివెళ్దాం

– ఎమ్మెల్యే అమిలినేని

సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభ విజయవంతం చేయండి

- జిల్లాలోని అన్ని నియోజకవర్గాల కంటే మనమే ఎక్కువ జన సమీకరణతో సభకు వెళ్దాం
- జిల్లాలో జరుగుతున్న మొదటి సభ ముఖ్యమంత్రి నుంచి మంత్రులు, 164 మంది ఎమ్మెల్యేలు, ఎంపీలతో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ
- ప్రతి గ్రామం నుంచి ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలిరండి
- మహిళలను ఎక్కువగా తీసుకువెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తాం
- ఆర్టీసీ బస్సులు ఏర్పాటుకు ప్రయత్నిస్తాం
- సూపర్ సిక్స్.. సూపర్ హిట్ బహిరంగ సభ సన్నాహక సభ

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో ప్రజావేదికలో ఈ నెల 10న జిల్లా కేంద్రంలో జరుగనున్న ముఖ్యమంత్రి సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభ

మిగతా 2లో

# ముఖ్యమంత్రి బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలివెళ్దాం

» మొదటి పేజీ తరువాయి

కోసం సన్నాహక సభను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో పట్టణం లోని టీడీపీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, టీడీపీ నాయకులు, బీజేపీ, జనసేన నాయకులు, కూటమి నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ మన నియోజకవర్గం అభివృద్ధిలో ముందుకు సాగాలంటే మెదటి సారి మన జిల్లా వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఇతర మంత్రులు, కేంద్ర మంత్రులు కూడా వస్తారు కాబట్టి మన ప్రాంతం నుంచి ఎక్కువ మంది వెళ్ళగలిగితే మనకు అవసరమైన నిధులు అడిగేందుకు బాగుంటుందన్నారు. గురువారం ఉదయం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్ ఫోన్ చేసి ముఖ్యమంత్రి సభా వేదిక కోసం చేస్తున్న ఏర్పాట్లు చాలా బాగున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. వేరే ప్రాంతాల్లో అయితే సభా వేదిక ఏర్పాట్లు చేయాలంటే చాలా ఇబ్బందులు ఉంటాయి కానీ అనంతపురంలో మీరు చేస్తున్న ఏర్పాట్లు చాలా బాగున్నాయని చెప్పడం నిజంగా చాలా సంతోషం. బీటీపీ కాలువ కోసం మెకానికల్ పనులు ప్రారంభించమని సదరు కాంట్రాక్ట్ సంస్థకు సి ఈ ద్వారా ఫోన్ చేయించాం. పంచాయతీ రాజ్ ద్వారా మనకు 3000 కిలోమీటర్లు రోడ్లు అవసరమున్నాయి. వాటిని కూడా పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లామని, 14 నియోజకవర్గాల్లో మన కళ్యాణదుర్గం ప్రాంతమే వెనుకబడినది అందుకోసం మన వీలైనంత ఎక్కువమందితో సభకు తరలివెల్దామన్నారు. కార్యకర్తలను, అభివృద్ధిని సమానంగా చూసుకుంటానని, కనీసం 10వేల మంది మహిళలను సభకు తీసుకెళ్లాలని, అందుకు మహిళలు నాయకత్వం తీసుకుని సభకు తీసుకురావాలన్నారు. సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.



## బాలికలపై లైంగిక దాడులకు పాల్పడితే కఠిన చర్యలు

### అవగాహన సదస్సులో ఐసీడీఎస్ సూపర్వైజర్

రాయదుర్గం, మేజర్ న్యూస్: బాలికలపై ఎవరైనా లైంగిక దాడులకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు గైకొన బడతాయని ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరత్నమ్మ తెలిపారు. మండలంలోని జుంజురాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్తోన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయురాలు వసంతలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన "మహిళా సాధికారిత సంకల్ప్" కార్యక్రమానికి సూపర్వైజర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె పోక్సో, పౌష్టికాహారం, పీసీఎండీటీ యాక్ట్, విద్యా, వైద్యం, బాలికలకు ఏదైనా ఆపద జరుగుతున్న సమయంలో సంప్రదించాల్సిన హెల్ప్ లైన్ నెంబర్లు మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. లైంగిక నేరంలో పడే శిక్షలు, పోలీస్, న్యాయవాదులతో చైల్డ్ ఫ్రెండ్లీ విధానం, తల్లి దండ్రులు లేని పిల్లలను పరిరక్షించే చైల్డ్ వెల్ఫేర్ సెంటర్ మరియు అంగన్ వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం గురించి ఆమె వివులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పీ శాలినీ బాయి, జీఎంఎస్కే రోజా, అంగన్ వాడీ కార్యకర్తలు సుమిత్ర, క్రిష్ణవేణి, రేకులకుంట గీత, ఆశా కార్యకర్తలు మల్లమ్మ, నరోజమ్మ, పాఠశాల బాలికలు పాల్గొన్నారు.

## ప్రతిభా పాటవ పోటీల్లో మూడో ర్యాంక్ సాధించి ప్రతిభ కనబరిచిన యం హర్షియా రోషిని




కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : ఈనాడు ప్రతిభ పాటవ పోటీల్లో పట్టణానికి చెందిన యం. హర్షియా రోషిని ప్రతిభ కనబరిచారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలోని గోల్డెన్ బెల్స్ హై స్కూల్ లో ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈనాడు నిర్వహించిన ప్రతిభా పాటవ ఎస్ ఏ రైటింగ్ పోటీలలో పాల్గొన్న యం హర్షియా రోషిని తృతీయ ర్యాంక్ రావడంతో ఈ సందర్భంగా చిన్నారి తండ్రి అస్లాం సాహెబ్ మీడియాతో మాట్లాడుతూ ప్రతిభా పాటవ ఎస్ ఏ రైటింగ్ లో నా కూతురుకి మూడో ర్యాంకు వచ్చినందుకు చాలా గర్వంగా ఉందంటూ అలాగే ఈనాడు యాజమాన్యం స్కూల్ పిల్లలకు ఇలాంటి ఎస్ ఏ కాంపిటీషన్లు పెట్టి వారిలోని ప్రతిభను గుర్తించినందుకు చాలా ఆనందంగా ఉందంటూ ఈనాడు యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

## బహిరంగ సభ స్థలం వద్ద జరుగుతున్న పనులను పరిశీలించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : అనంతపురం పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో ఈ నెల 10న జరగనున్న ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభ వద్ద ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చేపడుతున్న పనులను ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ స్థానిక నాయకులు పరిశీలంచారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు దగ్గరుండి అక్కడ చేపడుతున్న పనులను చూపిస్తూ సభా వేదిక, ప్రజలు, కార్యకర్తల గ్యాలరీలు, వాహనాల పార్కింగ్, ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు వచ్చే ఎంట్రీలను ఎక్కడ పెట్టాలని మ్యాప్ ద్వారా చూపించారు.

## వినాయక నిమజ్జనంలో పాల్గొన్న కాలవ భరత్

కనేకల్లు, మేజర్ న్యూస్ : కణేకల్ పట్టణంలో వినాయక నగర్ మరియు సిద్దప్ప గుడి దగ్గర రాంనగర్ లో మండపాలలో ప్రతిష్టించిన వినాయక స్వామికి గురువారం పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జనం వేడుకల్లో సందర్భంగా రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు తనయుడు యువ నాయకుడు కాలువ భరత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక స్వాములను ట్రాక్టర్ పై ప్రత్యేకంగా అలంకరించి డిజె సౌండ్ లతో యువత కేరింతలు కొడుతూ పట్టణ పురవీధుల గుండా ఊరేగించారు అనంతరం రామనగర్ హెచ్.ఎల్.సి కాలువ నందు నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించండి



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : అనారోగ్యంతో వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి సురేష్ పేర్కొన్నారు. గురువారం గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 31న రాత్రి ఆసుపత్రిలో కరెంటు లేక రోగులు ఇబ్బందులు పడ్డారని, ఆస్పత్రి సూపరింటెండెంట్ దృష్టికి తీసుకువెళ్లినా స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని అన్నారు. అలాగే జ్వరంతో ఉన్న వాళ్ళని, డెలివరీ అయిన మహిళలను, పురిటి పిల్లలను, అడ్మిట్ వారిని సందర్శించి వారితో మాట్లాడడం జరిగింది. మంచాల మీద ఎక్కడ కూడా బెడ్ షీట్లు వేయకుండా ఉన్నారు. ప్రతిరోజు దాదాపుగా 700మంది రోగులు ఆసుపత్రికి వచ్చి ఓపిలో చూపించుకుంటున్నారు. ఆస్పత్రిలో ఎక్కడ ఏ వార్డు ఉంది, ఏ డాక్టర్ ఏ రూములో ఎక్కడ ఉన్నారు, మందులు ఎక్కడ ఇస్తారు, ఇంజెక్షన్లు ఎక్కడ వేస్తారు తెలిపే బోర్డులు లేకపోవడంతో ఆసుపత్రికి వచ్చిన రోగులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. పై విషయాలు అన్నింటి మీద ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ జయవర్ధన్ రెడ్డిని కలిసి మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్, డివిజన్ కమిటీ సభ్యులు జిలాన్, రామాంజనేయులు, ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు రామ్ దాస్, నారాయణ, భాషా, విశ్వనాథ్, నాగార్జున, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలో ఎస్ జే పి ప్రభుత్వ స్కూల్ నందు బాల్య వివాహాల గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వల్ల పిల్లలు తన బాల్యం కోల్పోతారని, బాల్య వివాహము చట్టరీత్యా నేరమన్నారు. వాళ్ల వివాహం చేసిన వారు చట్టరిత్యా శిక్ష అర్హులు అవుతారన్నారు. బాల్య వివాహం చేయడం వల్ల ఆడపిల్ల జీవితం మీద ప్రభావం పడుతుందని, పిల్లలు మాతృ మరణాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ, జ్యోతి, శాంత కుమారి, మహిళా పోలీస్ కవిత, జయంతి, లక్ష్మీదేవి, మహాలక్ష్మి పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్‌కు ప్లేట్లు వితరణ



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణం శ్రీలంక కాలనీ 23వ వార్డులో గల అంగన్వాడి సెంటర్ నందు చెన్నై అనే వ్యక్తి అంగన్వాడి సెంటర్ కు ప్లేట్లు అందజేయడం జరిగింది. అలాగే పిల్లలకు అరటి పండ్లు, బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## జోకుమారుడు తొమ్మిది రోజుల వేడుకలు



కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల కేంద్రంలో జోకుమార్ వేడుకలు తొమ్మిది రోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బారికి వన్నూరు స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బారిక వన్నూరు స్వామి పద్మ దంపతుల ఇంటిలో బారిక వన్నూరు స్వామి ఉపవాస దీక్షలతో చెరువుకట్ట దగ్గర గల మట్టిని తెచ్చి జోకుమారని విగ్రహం తయారుచేసి ప్రాణ ప్రతిష్టిస్తారు. అనంతరం ఆరు మంది ముత్తైదులో పూజలు నిర్వహించి ముందుగా ఊరి రెడ్డి ఇంటికి వెళ్ళి మొదటి పూజ నిర్వహిస్తారు. అనంతరం ఈ తొమ్మిది రోజులపాటు ప్రతి ఇల్లు తిరుగుతూ దర్శనమిత్తు పూజలు అందుకుంటున్నారు. జోకుమారుడు ఎనిమిది రోజులపాటు ప్రతి ఇల్లు తిరుగుతూ పూజలు నిర్వహించి 9వ రోజు పౌర్ణమి నాడు సాంప్రదాయ పద్ధతిలో వేదమంత్రాలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి శ్రీ చిక్కనేశ్వర వడియారు చెరువు నందు నిమజ్జనం గావించి పున్నమి రోజుతో పూజలు సమాప్తం అవుతాయి. ఈ సంస్కృతి సంప్రదాయ పద్ధతులు బారికి వన్నూరు స్వామి తాత ముత్తాతల నుండి పరంపరగా కొనసాగుతుందన్నారు.

## లోకంలో గురువు స్థానం ఎంతో ఉన్నతమైనది

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : అనాదిగా లోకంలో గురువు స్థానం ఎంతో ఉన్నతమైందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి ఆదినారాయణ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ డి ఆదినారాయణ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ స్థాయి నుంచి రాష్ట్రపతి పదవిని అధిరోహించారని గుర్తు చేశారు. విద్యార్థులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో గురువు కృషి వెలకట్టలేనిదని తెలిపారు. అజ్ఞానం అనే అంధకారాన్ని పారద్రోలి జ్ఞానజ్యోతిని వెలిగించేవాడే గురువు అని కీర్తించారు. విద్యార్థులను క్రమశిక్షణతో నడిపిస్తూ వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేవాడే ఉపాధ్యాయుడని ప్రిన్సిపల్ డాక్టర్ డి ఆదినారాయణ కొనియాడారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి. ఎన్ మస్తానప్ప మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ మన జిల్లాలో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి ప్రథమ ఉపరాష్ట్రపతి పదవిని అధిరోహించడం మన జిల్లాకే గర్వకారణమని ప్రశంసించారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి ఆదినారాయణను కళాశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎం పరమేష్ , డాక్టర్ బి వెంకటరాముడు కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





### ఘటన స్థలాల్ని పరిశీలించిన రాయదుర్గం గ్రామీణ సీఐ వెంకటరమణ, క్లూస్ టీం

# వైన్ షాప్, గోల్డ్ షాప్‌లో భారీ చోరీకి పాల్పడిన దొంగలు

### వెంటిలేటర్ కిటికీ నుంచి చోరీకి పాల్పడినట్లు గుర్తించిన పోలీసులు

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఉన్నా ఏఆర్ బళ్లారి జువెలర్స్ షాపులో, దాదాపుగా 7 కేజీలు వెండి, 30 గ్రాములు బంగారు నగలు అపహరించినట్లు బాధితుడు మమ్మద్ మతీన్ వాపోయాడు.. అంతేకాకుండా తన పక్కనే ఉన్న వైన్ షాప్ లో దొంగలు పడ్డారు..వైనషాప్ పైన భాగంలో ఉన్న వెంటి లెటర్ కిటికీ నుంచి దొంగలు వచ్చినట్లు యజమానులు గుర్తించారు.. వైన్ షాపులో రూ. దాదాపు నాలుగు లక్షల ఉన్నట్లు పోయినట్లు బాధితులు తెలిపారు.. ఘటన స్థలాన్ని రాయదుర్గం గ్రామీణ సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో కనేకల్ ఎస్సై నాగ మధు, గుమ్మగట్ట ఎస్ఐ ఈశ్వరయ్య, బొమ్మనల్ ఎస్సై నబి రసూల్, క్లూస్ టీంబృందం ఘటన స్థలాలను పరిశీలించారు.. దర్యాప్తు వేగవంతంగా చేస్తున్నట్లు సీఐ వెంకటరమణ విలేకర్ సమావేశంలో పేర్కొన్నారు.

# 6న అనంత పద్మనాభ స్వామి వ్రతం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం హెచ్ ఎల్ సి కెనాల్ శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారి ఆలయములో సెప్టెంబర్ ఆరవ తేదీన శనివారం అనంత పద్మనాభ స్వామి వ్రతము నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి దేవనూరు సుందరం విజయ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం ఎనిమిది గంటలకు మహా గణపతి పూజ, అనంత పద్మనాభ స్వామి వ్రతం నిర్వహిస్తామన్నారు. ఉదయము 10-30 గంటలకు ఇస్కాన్ అనంతపురం ప్రతినిధి పరమ కరుణ గౌరీ హరిదాస్ ప్రభు చే ప్రవచనం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు పుబ్బరాజు విజయ కుమార్ వేద మంత్రోచ్చారణల మధ్య అనంత పద్మనాభ స్వామి వ్రతం నిర్వహిస్తామన్నారు. కనుక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, అనంత పద్మనాభ స్వామి కృపనకు పాత్రులు కావాలని దేవనూరు సుందరం విజయ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# శ్రీ రాధాస్వామి పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీరాధాస్వామి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. 5వ తేదీ శుక్రవారం ప్రభుత్వ సెలవు కావడంతో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీలరాజు అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు టీచర్స్కు పలురకాల క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండ్ టీ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసిన అనంతరం పలువురు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ దినోత్సవాన్ని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినంగా జరుపుకుంటున్నామని ఆయన దేశానికి అందించిన సేవలను పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంగనాయకులు, మారుతి, హనుమంతరాయుడు, దిలీప్ కుమార్, యామిని, ఉమాదేవి తేజస్విని, హరిత, ప్రతిభ, మౌనిక, వీరాదేవి, కేరళ ఉపాధ్యాయులు ప్రణీత డయల్, షైనీ డయల్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేపు శ్రీ లక్ష్మీనరసింహస్వామి హుండీల లెక్కింపు

### దేవాలయ కార్యనిర్వహణ అధికారి సిఎన్ తిరుమలరెడ్డి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను లెక్కించనున్నట్లు దేవాలయ కార్య నిర్వహణ అధికారి సీఎన్ తిరుమలరెడ్డి తెలిపారు. గురువారం హుండీ లెక్కింపు వివరాలను ఈవో విలేకరులకు వెల్లడించారు. భక్తులు స్వామికి సమర్పించే ఐదు హుండీల్లోని కానుకులను రేపు ( శనివారం ) లెక్కించనున్నట్లు తెలిపారు. దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో ఉదయం 9 గంటలకు హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు చెప్పారు. హుండీ లెక్కింపులో పాల్గొనే భక్తులు సాంప్రదాయ దుస్తులైన తెల్ల పంచ, కండువా మాత్రమే ధరించి హాజరుకావాలని గుర్తు చేశారు.

# నేత్రదానంపై అపోహలు వద్దు..

▸▸ మొదటి పేజీ తరువాయి

మరొకరికి అమరిన కారణంగా వారి చూపుల్లో మృతులు సజీవంగా ఉండిపోతారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. దానాలలో ముఖ్యంగా నేత్రదానం కూడా ఎంతో ప్రధానమైనదని కలెక్టర్ తెలిపారు. నేత్రదానం చేస్తామని ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. తాను ఒక దివంగత మహానటుడి నేత్రదానంపై స్ఫూర్తి చెంది ఇటీవల కాలంలో విజయవాడలో తన సతీమణితో కలిసి నేత్రదాన ప్రతిజ్ఞ చేశానని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవ కార్యక్రమాలు చాలా బావున్నాయి అని రెడ్ క్రాస్ కార్నియా సేకరణ కేంద్రమును త్వరలోనే పూర్తిస్థాయి ఐ బ్యాంక్ గా తీర్చిదిద్దాలని తద్వారా రాయలసీమ జిల్లాలలో మొదటి ఐ బ్యాంక్ ను స్థాపించి స్థానికులకు ఈసేవలు ఉపయోగపడేలా చూడాలని సూచించారు. అనంతరం రెడ్ క్రాస్ వైస్ ఛైర్మన్ డా.జి లక్ష్మణ్ ప్రసాద్ విద్యార్థులతో నేత్రదాన ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమానికి విచ్చేసిన గవర్నమెంట్ కాలేజీ, ఎస్.ఎస్.బి.ఎన్. కాలేజ్, కె.ఎస్.ఎన్. మహిళా డిగ్రీ కాలేజీ, కె.ఎస్.ఆర్. జూనియర్ కాలేజీ ల నుంచి దాదాపు 500 పైగా విద్యార్థులు వారి ప్రోగ్రామ్ ఆఫీసర్లు రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు, రెడ్ క్రాస్ నేత్ర కేంద్రము కమిటీ సభ్యులు, జిల్లా అందత్వ నివారణ సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ సాయిడన్నా శాస్త్రి,ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ వైద్యుడు పద్మజ ఇతర సామాజిక సేవా కార్యకర్తలతో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ ఆర్ట్స్ కళాశాల నుంచి ప్రారంభమై, టవర్ క్లాక్ సెంటర్, సప్తగిరి సర్కిల్ జిల్లాపరిషత్ మీదుగా తిరిగి ఆర్ట్స్ కళాశాల వద్ద ముగిసినది. ర్యాలీ ఆద్యంతం నేత్రదాన నినాదాలతో, అవగాహనతో ముందుకు సాగింది.

# ఆసుపత్రిలో గందరగోళం..

▸▸ మొదటి పేజీ తరువాయి

అయితే సూపరింటెండెంట్ గా ఆయన పూర్తిగా అన్ఫిట్ అని కనీసం ఆసుపత్రిలో విధులు నిర్వహించకుండా ప్రైవేటు ఆసుపత్రులలో విధులు నిర్వహిస్తుంటారంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అలాంటి ఆయనకు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి బాధ్యతలను అప్పగించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీసం ఆసుపత్రి పరిధిలో ఏమి జరుగుతుందో తెలుసుకునే పరిస్థితి కూడా ఆయనకు లేదని అదేవిధంగా ఆయన గతంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సమయంలో వైద్యులు సిబ్బంది పట్ల బాధ్యత రాహిత్యంగా వ్యవహరించి ఆసుపత్రిని పూర్తిగా గాలికి వదిలేసారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పుడిప్పుడే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఉన్నతాధికారి పర్యవేక్షణలో ఆసుపత్రి బాగుపడుతుందని ఆలోచిస్తున్నా నేపథ్యంలో కొత్త ముఖం రావడంతో ఆసుపత్రి మరోసారి తిరుగు ముఖం పడుతుందని తీవ్రంగా విమర్శిస్తున్నారు.

**ఆసుపత్రిలో సీనియర్ వైద్యుడు హల్చల్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అనస్తీసియా ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న ఓ సీనియర్ వైద్యుడు గురువారం హల్చల్ చేశాడు. తాను అన్ని విధాలుగా అన్ని విభాగాలుగా సీనియర్ నని తనను కాదని తనకంటే జూనియర్ అయినా అతనికి సూపరింటెండెంట్ విధులను ఎలా అప్పగిస్తారంటూ తీవ్రంగా విమర్శిస్తున్నారని వార్తలు హల్చల్ చేస్తున్నాయి. అదేవిధంగా ఆయన జిల్లా కేంద్రానికి సంబంధించిన ప్రధాన ప్రజా ప్రతినిధి వద్దకు వెళ్లి ఈ ఉత్తర్వులను పూర్తిగా నిలుపుదల చేయాలని పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నారంటూ వార్తలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం గత మూడు రోజుల నుంచి విధులలో చేరకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని గాడిలో పెట్టే అధికారులు వస్తారా లేక ఆసుపత్రిని అధోగతి పాలు చేసి గతంలో దుష్టశక్తుల కనుసన్నల లోనే మరోసారి ఆసుపత్రిని అధ్వాన్నంగా చేసి చేతులు దులుపుకుంటారా అంటూ విమర్శిస్తున్నారు. గతంలో ఉన్న ఉన్నతాధికారి మొత్తం ఆసుపత్రి వ్యవహారాలను కొందరి చేతులకు అప్పగించి పాలన వ్యవస్థను అత్యంత అస్తవ్యస్తంగా తీర్చిదిద్దారని ఇప్పుడిప్పుడే బాగుపడుతున్న ఆసుపత్రిని నాశనం చేసే అవకాశం మరోసారి వారికి అందుతుందని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా చిత్తశుద్ధితో ప్రజాప్రతినిధులు జిల్లా ఉన్నతాధికారులు ఆసుపత్రి పై చొరవ చూపి తగిన చిత్తశుద్ధి కలిగిన వ్యక్తిని ఆసుపత్రి ఉన్నతాధికారిగా నియమించాలని కోరుతున్నారు.

# చెత్త తయారీ కేంద్రాన్ని సందర్శించిన

### జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శివశంకర్



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలంలోని ఇప్పేరు గ్రామ పంచాయతీ నందు చెత్త తయారు చేసే కేంద్రాన్ని గురువారం జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శివశంకర్ సందర్శించారు. ఇంటింటి చెత్తసేకరణ కార్యక్రమంలో భాగంగా.ఇందులో క్లాత్ మిత్ర వారు ప్రతి రోజు చెత్తని ప్రతి ఇంటి నుండి సేకరిస్తున్నారా లేదా అనే విషయము ఆ గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు, ప్రతిరోజు చెత్త తీసుకుపోయే దానికి వస్తున్నారా లేదా అని అడిగారు, కొంతమంది వస్తున్నారని మరి కొంతమంది చూడలేదని ప్రొద్దున్నే వారు రాకముందే పనులకు వెళ్ళుచున్నామని తెలియజేసినారు ఇందులో భాగంగానే ఎస్ డబ్ల్యూ పిసి చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని కూడా సందర్శించడం జరిగినది ఇందులో వానపాముల ద్వారా తయారైన వర్మి ఎరువును పరిశీలించినారు షెడ్ పైకి ప్రాకేటటువంటి తీగ మొక్కలైన బీర సొరకాయ వంటి వాటిని పెంచవలసినదిగా తెలియజేసినారు, కార్యక్రమంలో ఎంపీడీవో పి కుల్లాయి స్వామి పంచాయితీ కార్యదర్శి పవన్ కుమారి ఇంజనీరింగ్ అసిస్టెంట్ సాయి ప్రత్యూష ఎంపీటీసీ రమేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం చేయొద్దు : ఈఓఆర్డి బాలాజీ



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ప్రజాసమస్యల పరిష్కారం పట్ల అధికారులు నిర్లక్ష్యం చేయొద్దని మండల విస్తరణ అధికారి బాలాజీ సచివాలయ ఉద్యోగులకు సూచించారు. మండల పరిధిలోని ఎనుముల దొడ్డి సచివాల యాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ ఉద్యోగులతో మాట్లాడుతూ అనేక సమస్యలపై సచివాలయానికి వచ్చే ప్రజలపట్ల నిర్లక్ష్యం చేయకుండా సచివాలయం పరిధిలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని మీ పరిధిలో లేని సమస్యలను ఉన్నతస్థాయి అధికారులు దృష్టికి తీసుకెళ్ళేందుకు కృషి చేయాలి అన్నారు. ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ సమయానికి విధులకు హాజరు కావాలన్నారు. సచివాలయ సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. పలు రికార్డులను పరిశీలించిన ప్రభుత్వం చేపట్టిన పలు సర్వేల గురించి ఆరా తీసి పురోగతిని సాదించాలన్నారు. ముఖ్యంగా వర్షాలు పడుతుండటం వల్ల వైరల్ ఫీవర్లు పెరిగి ప్రజల అనారోగ్యానికి గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రజలకు అవగాహన కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్నతో మర్యాద పూర్వక భేటీ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్నను ఇన్స్టిట్యూట్ పూర్వ విద్యార్థి కె.హబీబ్ మర్యాద పూర్వకంగా కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. 13 సంవత్సరాల క్రితం ఇదే ఇన్స్టిట్యూట్ లో కంప్యూటర్ శిక్షణ ను పూర్తి చేసుకున్నాను. ఇటీవల విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం కు ఎంపికైన సందర్భంగా సంస్థ డైరెక్టర్ జయన్న ను కలిసి స్వీట్లు ఇస్తూ ఆనందం వ్యక్తం చేస్తూ అప్పటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. అపుడు మాకు ఇన్స్టిట్యూట్ లో మీరు నేర్పిన కంప్యూటర్ స్కిల్స్, మోటివేషన్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ వలన ఈరోజు నేను ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కారణమైన సంస్థ డైరెక్టర్ జయన్నకి,సంస్థ కు ఎప్పటికీ రుణపడి ఉంటాను. విద్యార్థులు కు ఆర్థిక సహాయం అందిస్తూ వారి హృదయాలలో శాశ్వత స్థానం పొందినారు. ఎంతో మంది నిరుద్యోగులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ క్రమశిక్షణ ను నేర్పిన శిక్షకుడివి, విచక్షణ చెప్పే దీక్షుకుడివి, స్వార్థం లేని సంస్కారివి, మేధస్సు ను పెంచే పెన్నిధివి, అందరి మన్ననలను పొందిన సంస్థ డైరెక్టర్ జయన్నని ఆదర్శంగా తీసుకుని నా వరకు ఏదైనా అవసరం ఉంటే విద్యార్థులకు మరియు సంస్థ కు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని పూర్వ విద్యార్థి హబీబ్ తెలిపారు. ఎంత పై స్థాయి కి ఎదిగినా చాలా సంవత్సరాలు తరువాత గుర్తు పెట్టుకొని వచ్చి కలసినందుకు సంస్థ డైరెక్టర్ జయన్న సంతోషం వ్యక్తం చేశారు.



# మిలాద్ ఉన్ నబీ ఊరేగింపును విజయవంతం చేయండి

### పిలుపు నిచ్చిన కమిటీ సభ్యులు

రాయదుర్గం, మేజర్ న్యూస్: మిలాద్ ఉన్ నబీ సందర్భంగా నేడు (శుక్రవారం) ఉదయం 9 గంటలకు నిర్వహించే ఊరేగింపును విజయవంతం చేయాలని మస్జిద్ గౌసే ఆజం, మసాజిదే అస్లే సున్నత్ వజమాత్ కమిటీల సభ్యులు గురువారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉదయం 9 గంటలకు జరుపుకునే మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులో ముస్లిం సోదరులంతా పాల్గొనాలని వారు కోరారు. ఈ ఊరేగింపు బళ్లారి రోడ్డులోని మస్జిద్ గౌసే ఆజం నుండి 9 గంటలకు ప్రారంభమై ఆత్మకూరు వీధి, ఊరువాకిలి, వినాయకసర్కిల్, లక్ష్మీబజార్, కణేకల్లు రోడ్డు, కేబీ ప్యాలెస్, ఓబుళాచారి రోడ్డు మీదుగా తిరిగి మస్జిద్ గౌసే అజం వద్దకు చేరుకుంటుందని వారు తెలిపారు. అనంతరం అన్నదానం నిర్వహించనున్నట్లు సభ్యులు తెలిపారు. సాయంత్రం ఆసరే ముబారక్ ప్రదర్శన కూడా జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అబ్దుల్ వహాబ్, అబుబకర్, ఇస్మాయిల్, ఫక్రుద్దీన్, అజీజ్, అస్లాం, అబ్దుల్ హమీద్, బ్రెడ్ శర్వన్, హబీబ్, మహమ్మద్ షఫీ, ఫైజుల్లా, మహమ్మద్, వహాబ్ సాబ్, అల్లాబకాష్ నిజాముద్దీన్, ఆహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్యామ్ గోబెల్స్ పబ్లిసిటీ..!!

▸▸ మొదటి పేజీ తరువాయి

**అసలు విషయానికొస్తే.. :**




ప్రభుత్వం ఇటీవల 6014 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ప్రకటిస్తే 4678 అంటే దాదాపు 80 శాతం పోస్టులు శ్యామ్ కోచింగ్ సెంటర్ కి వచ్చాయని పబ్లిసిటీ చేసుకోవడం దేనికి సంకేతం. ఇది ఎక్కడా సాధ్యమయ్యే పనేనా..? ఇంత బాహాటంగా మోసపూరిత ప్రకటనలు చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్నారని తోటి కోచింగ్ సెంటర్ అకాడమీలు, నిర్వాహకులు వాపోతున్నారు.

**ఆ మహిళ టాప్ ర్యాంకర్ ఎక్కడ చదివారు శ్యామ్..?**

మహిళా టాప్ ర్యాంక్ విషయం గమనిస్తే ఈమె శ్యామ్ కోచింగ్ సెంటర్ లో కోచింగే తీసుకోలేదు. ఈమె స్వయంగా కృషి కోచింగ్ సెంటర్ లో కోచింగ్ తీసుకున్నది. ఈమెకు ఈమె పేరెంట్స్ కు డబ్బు ఆశ చూపి ఈ విజయం తన కోచింగ్ సెంటర్లో సాధించిందని నిరుద్యోగులను రాబట్టుకునేందుకు మోసపూరిత ప్రకటనలు చేస్తున్నారు. ఇవే కాదు ప్రతి జిల్లా ఫస్ట్ సాధించిన వారికి కూడా 50వేల రూపాయలు ఇచి ఇవి తమ క్లాసుల ద్వారా వచ్చిన ర్యాంకులు అని ప్రకటనలు ఇస్తున్నారు. ఇలాంటి వాటితో పాటు వీరి ఆఫ్లైన్, ఆన్లైన్ క్లాసులు విన్నా, పబ్లికేషన్స్ రూల్స్ పాటించకుండా ప్రింట్ చేస్తున్న దొంగ వ్యాపారం చేసే బుక్స్ చదివిన, ఉచిత పరీక్షలు రాసినా, పొరపాటున వీరు యాప్ డౌన్ లోడ్ చేసుకున్నా, ఇవేకాకుండా వారు యూట్యూబ్ లో ఉచిత డెమో క్లాసులు విన్నా కూడా మా వల్లే మీకు జాబ్ వచ్చిందని వారి విజయాలు కూడా వీరు ఖాతాలోకి వేసుకుంటున్న దౌర్భాగ్యపు సంఘటనలు కోకొల్లలు. నిజంగా వీరు నిర్వహించిన క్లాసులు ఎగ్జామ్స్ నుండి ప్రశ్నలు కూడా రాక వీరి దగ్గర కోచింగ్ తీసుకున్న అభ్యర్థులు లబోదిబో అంటున్న వీరు మాత్రం అబద్ధపు ప్రచారాలు ఘనంగా రెండు రాష్ట్రాలలో అన్ని రకాల మీడియాలో ఇస్తూ.. ముఖ్యంగా పతాక శీర్షికన మాయ ప్రకటనలతో ఈ రిజల్ట్స్ చూపి కొత్త అభ్యర్థులు వారి వద్ద కోచింగ్ తీసుకోవాలని గోబెల్స్ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు.

**దొంగ ర్యాంకర్లను వెంటబెట్టుకొని హోమ్ మినిస్టర్ అభినందిస్తున్నట్లు ఫోటోలా..?**

శ్యామ్ కోచింగ్ సెంటర్ తన గోబెల్స్ ప్రచారాన్ని ఏ స్థాయికి అయిన తీసుకెళ్ళేందుకు వెనకాడడం లేదు. దొంగ ర్యాంకర్లను వెంటబెట్టుకుని ఏకంగా హోమ్ మినిస్టర్ అభినందిస్తున్నట్లు ఫోటోలు దిగడం వీరికే చెల్లిందని సహ కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు తూర్పారబడుతున్నారు. మరి హోం శాఖ ఏం చేస్తోందో..?

# ఉపాధ్యాయుడే విద్యార్థికి మార్గదర్శి

**ఉపాధ్యాయుల సత్ప్రవర్తన విద్యార్థికి స్ఫూర్తి**

**అనంత వైద్య విద్యార్థులకు గురువులంటే ఎనలేని ప్రేమ**

**వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా**



అనంతపురం, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెడికల్ కళాశాలలోని సుశ్రుత హాల్లో 2022 వ బ్యాచ్ మెడికోలు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కేకును కట్ చేసి ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా అందరికీ తినిపించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా మాట్లాడుతూ ఉపాధ్యాయుల సత్ప్రవర్తన విద్యార్థికి స్ఫూర్తి అని, దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని ఆ యువత స్ఫూర్తిగా తీసుకునే ఉపాధ్యాయులు మరింత స్ఫూర్తిదాయకంగా జీవితాన్ని కొనసాగించినప్పుడే యువతలో మార్పు తీసుకు రాగలరని తెలిపారు. అనంత వైద్య కళాశాల విద్యార్థులకు గురువులంటే ఎనలేని ప్రేమ అని, ఇంత మంచి గురు శిష్య సంబంధాలను పటిష్టపరిచే విద్యార్థులు మాకు దొరకడం మా అదృష్టం అని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ లు ఆచార్య డాక్టర్ తెలుగు మధుసూదన్, ఆచార్య డాక్టర్ శంకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు కొవ్వొత్తుల వలె వారు కరిగిపోతూ విద్యార్థుల జీవితాలలో వెలుగు రేఖలు నింప దానికి అహర్నిశలు శ్రమిస్తారని, ఉపాధ్యాయులు మీ మంచి కోసం కఠినంగా ఉన్నారు అంటే విద్యార్థులు అభివృద్ధి లోకి వస్తారని తెలిపారు. విద్యార్థులు పరిశోధన వైపు,వైద్య విద్యలో నాణ్యతవైపు అడుగులు వేయాలంటే దానికి స్ఫూర్తి ఉపాధ్యాయులని తెలిపారు. ఎన్ ఎస్ ఎస్ లోని వైద్య విద్యార్థులు కూడా కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ సాయి గ్రేస్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు తో కలిసి ప్రిన్సిపాల్ ను శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ వాల్మీకి శ్రీనివాస్, డాక్టర్ ఆది నటేష్, డాక్టర్ గాలేటి చంద్రశేఖర్, డాక్టర్ విష్ణు, డాక్టర్ సుమన గోపీచంద్, డాక్టర్ సుష్మ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రెహమాన్, డాక్టర్ వినీల్ రాజ్ 2022 వ బ్యాచ్ వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా.. పోరు దద్దరిల్లాలి!

**భారీగా తరలిరావాలని శ్రేణులకు శైలు పిలుపు**

శింగనమల పీసీ,మేజర్ న్యూస్: వ్యవసాయం దండగ అని చెప్పిన చంద్రబాబుకు రైతుబాధలు తెలిసేలా అన్నదాతలను ఏకం చేసి రైతు పోరును దద్దరిల్ల చేయాలని శింగనమల వైసిపి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ సాకే శైలజనాథ్ పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రైతుల కష్టాలు, బాధలు విని రైతుల పక్షాన ఈ నెల 9వ తేదీన "రైతు పోరు" కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో వైసీపీ శ్రేణులతో సమీక్ష సమావేశం నిర్వహించిన శైలూ రైతు పోరు కార్యక్రమం కోసం జన సమీకరణ, పార్టీ బలోపేతం, గ్రామ కమిటీల నియామకాలపై ఆరు మండలాల కన్వీనర్లు, జిల్లా వైసీపీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడు తూ.. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, రైతుల పట్ల బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. రైతులు యూరియా కోసం క్యూలలో నిలబడే పరిస్థితి రావడం రాష్ట్రానికి దౌర్భాగ్యకరమని అన్నారు. "తప్పుడు వార్తలు సృష్టిస్తే మీ అంతు చూస్తాం" అని చంద్రబాబు చేసిన వ్యాఖ్య సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు యూరియా సక్రమంగా అందించడంలో వైఫల్యం చెందిన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే బెదిరింపులు చేయడం ప్రజాస్వామ్య పద్ధతి కాదని ధ్వజమెత్తారు. సింగనమల నియోజకవర్గం వ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా, స్థానిక ఎమ్మెల్యే వారి సమస్యలను పట్టించు కోవడం లేదని ఆయన విమర్శించారు.ఈ నెల 9వ తేదీన నియోజకవర్గంలోని



ఆరు మండలాల నుంచి పార్టీలకతీ తంగా రైతు పక్షపాతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, అనంతపురంలోని జడ్పీ హాల్ వద్ద సమావేశమై ఆ తర్వాత ఆర్డీవోకు వినతి పత్రం అందజేయాలని ఆయన పిలుపునిచ్చారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కలలుగన్న రైతు రాజ్యం, ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోనే సాధ్యమవుతుందని అన్నారు. అలాగే, ఈనెల 10వ తేదీన చంద్రబాబు అనంతపురం రాక సందర్భంగా రైతుల సమస్యలను ఆయనకు తెలియజేసే విధంగా రైతు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని రైతు పక్షపాతులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు, జిల్లా వ్యవసాయ అనుబంధ సంఘాల అధ్యక్షులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# లాఠీ పదోన్నతి అధోగతిలో.. ప్రమోషన్ రాని సిఐలు వీఆర్ఎస్ బాట??

▸▸ మొదటి పేజీ తరువాయి

సిఐలు ఎన్నోసార్లు అధికారులకు రాజకీయ నాయకులకు విన్నవించినప్పటికీ ప్రమోషన్లు రాకపోవడంపై ఎన్నో సంవత్సరాలుగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ బ్యాచ్ లో ఉన్నవారు ఇద్దరు సిఐలు, రిటైర్ అయి కూడా కొన్ని నెలలు కావస్తుంది. ఈ బ్యాచ్ కి చెందిన ఒక సిఐ ఎంతోమంది అధికారుల వద్దకు రాజకీయ నాయకుల వద్దకు వెళ్లి మంత్రులతో ఎన్నోసార్లు చర్చించినప్పటికీ ప్రమోషన్ రాకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ 13 రోజుల క్రితం వీఆర్ఎస్ కు అప్లై చేసినట్లు సమాచారం. వీరే కాకుండా అనంతపురం జిల్లా వ్యాప్తంగా గత పది సంవత్సరాలుగా కానిస్టేబుళ్లు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ల వరకు వచ్చి ప్రమోషన్లు ఆగిపోయిన పరిస్థితి. వీరితోపాటు ఉద్యోగాలు నిర్వహిస్తున్న కోస్తా ఆంధ్రాలో ఉన్నవారు మూడు ప్రమోషన్లు పొంది ఏఎస్ఐలుగా విధులు నిర్వహిస్తున్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, హోమ్ మినిస్టర్, డిజిపి, పక్క ప్రణాళిక తీసుకుని కసరత్తు చేస్తే తమకు ఇప్పుడున్న పరిస్థితులలో ప్రమోషన్ల విషయం చేయడం కష్టమైన పని కాదని వీరు, తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మళ్లీ ప్యానెల్ ఇయర్ వచ్చేంతవరకు వేచి చూడాల్సిందేనా?**

రాష్ట్రవ్యాప్తంగా కేవలం మాకు మాత్రమే ఐదు ప్రమోషన్లు రావాల్సి ఉంటే ఒక్క ప్రమోషన్ తోనే సరిపెట్టుకొని రిటైర్ అయ్యే పరిస్థితికి తాము వచ్చామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆగస్టు 31 తో ప్యానల్ ఇయర్ అయిపోయిందని ఇప్పుడు ఏం చేయలేని పరిస్థితి, మళ్లీ వచ్చే సంవత్సరం,ప్యానెల్ ఇయర్ వచ్చేంతవరకు వేచి చూడాల్సిందేనని తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గతంలో స్పెషల్ బ్రాంచ్ కు ఎస్సీ ఎస్టీ డిఎస్పీలుగాను స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీలను మహిళా పోలీస్ స్టేషన్లకు డీఎస్పీలు ప్రమోషన్ల మీద వీరికి అవకాశాలు ఉండేవి. అయితే ఆ ప్రమోషన్లు పూర్తిస్థాయిలో నిలిపియడంతో డైరెక్ట్ గా ప్రమోషన్లు ఆపేశారు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఖాళీ పోస్టులు లేవని అందువల్ల ప్రమోషన్లు ఇవ్వడం కుదరదని వీరికి చెబుతూ ఉండడం పై ప్రతి సంవత్సరం వీరు ఎన్నిసార్లు అధికారులకు వెల్లడించినా ఎవరూ పట్టించుకోని పరిస్థితి, డిజిపి దొరవారు, ఇప్పటినుంచైనా కసరత్తు చేసి జనవరిలో ప్రమోషన్లు ఇచ్చే లాగా ఏర్పాటు చేస్తే తమకు కొంచమైనా ఉపశమనం ఉంటుందని వీరు చెప్పుకుంటున్న పరిస్థితి.

# సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం మూడవ రోడ్డు సాయి విజ్ఞాన్ పాఠశాలలో రేపు సెలవు కారణంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్కేయూ పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య కె సుధాకర్ బాబు, పాఠశాల డైరెక్టర్లు ఎం.వీ.శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు, ప్రధానోపాధ్యాయురాలు లావణ్య రామ్ హాజరయ్యారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఆక్టివిటీస్, గేయలతో గురువుల పట్ల తమ గౌరవాన్ని వ్యక్తపరిచారు. ముఖ్య అతిథి గా హాజరైన కె.సుధాకర్ బాబు మాట్లాడుతూ.. గురువులను పూజించటం మన భారతీయ సంస్కృతి అని చెప్పారు. పాఠశాల డైరెక్టర్లు, ప్రిన్సిపల్ మాట్లాడుతూ పిల్లలకు మొదటి గురువులైనా తల్లిదండ్రుల యొక్క విశిష్టతను వారి గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు గురువులకు తాంబూలం ఇచ్చి వారి పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఈ కార్యక్రమాన్ని ముగించారు.

## మెడికల్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్‌గా సాయి గ్రేస్



అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ గా 2012 వ బ్యాచ్ గ్రూప్ వన్ ఆఫీసర్ సాయి గ్రేస్ ను నియమించగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా ను కలిసి బాధ్యతలు తీసుకున్నారు. సాయి గ్రేస్ 2012 వ బ్యాచ్ గ్రూప్ వన్ ఆఫీసర్ గా నియమితులై అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా కడపలో రిమ్స్ వైద్య కళాశాలలో, రిమ్స్ దంత వైద్య కళాశాలలో తర్వాత అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ గా అనంత వైద్య కళాశాలలో ఐదు సంవత్సరాలు పనిచేసి తప్పనిసరి బదిలీల్లో భాగంగా తిరుపతి మెడికల్ కళాశాలకు, ఆ తర్వాత ఫారన్ సర్వీస్ లో భాగంగా కడపలోనే డిపార్ట్మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్ లో, తిరిగి మల్ల అనంత మెడికల్ కళాశాలకు అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ గా వచ్చారు. నిజాయితీతో వృత్తి ధర్మాన్ని పాటిస్తూ, ఎంత మంచి పేరు తెచ్చుకున్న మంచి ఆఫీసర్ మళ్లీ మెడికల్ కాలేజ్ కు రావడం మా కళాశాలకు అదృష్టమని ప్రిన్సిపాల్ ఆచారి డాక్టర్ షారోన్ సోనియా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చౌడేశ్వరి దేవి, ఆఫీసు సూపరింటెండెంట్ లు అతావుల్లా, షర్మిల, మౌలా సాబ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు తదితరులు ఏడి సాయిగ్రేస్ కు స్వాగతం పలికారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

### – సిడిపిఓ అంగన్వాడి వర్కర్లకు సన్మానం



అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం అర్బన్ ప్రాజెక్టులో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ముందుగానే జరపడం జరిగింది అమ్మబడి తొలిబడి పేద వర్గాలకు చెందిన పిల్లలు తొలి అక్షరము నేర్చుకునేది మన అంగన్వాడి కేంద్రాల్లోనే అడుగులు రాని మాటలు సరిగ్గా రాని పిల్లలను అమ్మలా ఒడిలో కూర్చోబెట్టుకొని అమ్మ ప్రేమను రంగరించి అక్షరాలు దిద్దించే తొలి నడతను నేర్పేది అంగన్వాడి టీచర్ అమ్మలే ఇలా ప్రతి శిశువు తొలి అక్షర అభ్యాస గురువులు అంగన్వాడి టీచర్లు పిల్లల బంగారు భవిష్యత్తుకు తొలి అడుగులు అంగన్వాడి కేంద్రం నుంచే మొదలు రేపు సెలవు దినం కావడంతో ముందుగానే టీచర్లందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు సిడిపిఓ అనురాధ మేడం అంగన్వాడీ టీచర్ నుంచి సూపర్వైజర్ సూపర్వైజర్ నుంచి సిడిపిఓగా అయినా అనురాధ అంగన్వాడి టీచర్లకు ఆదర్శమని అంగన్వాడి టీచర్లు కొనియాడారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు జమున రుక్మిణీలను ఘనంగా సన్మానించారు.

## నూతన కళ్యాణ మండపం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : అంతపురం జిల్లా స్పాంజ్ ఐరన్ మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ నూతనంగా నిర్మించిన విషయం విధితమే..ఈ నేపథ్యంలో కళ్యాణ మండప ప్రారంభోత్సవంలో రాయదుర్గం.. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చేతుల మీదుగా నూతన కళ్యాణ మండపం ని గురువారం అట్టాసంగా ప్రారంభించారు.. అనంతపురం డిస్టిక్ స్పాంజ్ ఐరన్ మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ నిర్మించిన ఆంజనేయ స్వామి కళ్యాణ మండపాన్ని ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి , పార్టీ ఎంపీటీసీలు తలారి గంగాధర్, మొండి మల్లికార్జున తెదేపా సీనియర్ నాయకులు ఆకాశ వెంకటేశులు, మారెన్న, షణ్ముఖ, సోమలాపురం శంకర్, బోయ నాగ, మకాశి బసవరాజు, ఫ్యాక్టరీ యజమానుల అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బుంగ సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

### – శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధ్యక్షులు చలపతి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బుంగ సంజయ్ కుమార్ మాదిగ జన్మదిన వేడుకలు, సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం తూర్పుగోదావరి జిల్లా మండపేటలోని సూర్య కన్వెన్షన్ హాల్ లో రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు పిఎం రమేష్ మాదిగ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి జవహర్ బాబు, మండపేట ఎమ్మెల్యే చౌదరి, అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల ఎమ్మార్పీఎస్ ఎస్ఎస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచారు. అనంతపురం జిల్లా నుంచి ఎమ్మార్పీఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు కోయిలదిన్నె చలపతి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కమిటీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లి బుంగ సంజయ్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చలపతి మాట్లాడుతూ మాదిగల హక్కుల కోసం, రిజర్వేషన్ల కోసం, అభివృద్ధి, సంక్షేమం ఫలాల సాధన కోసం బుంగ సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో కమిటీ నాయకులు, కార్యకర్తలు పని చేస్తూ ముందుకు వెళ్తామని తెలిపారు.







# మార్కెట్ యార్డు ఛైర్మెన్‌గా దండు శ్రీనివాసులు

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం చింతమేకలపల్లి గ్రామానికి చెందిన దండు శ్రీనివాసులను మార్కెట్ యార్డు ఛైర్మెన్ గా నియమిస్తూ టిడిపి అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది.టిడిపి నాయకులు దండు శ్రీనివాసులు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు.అయితే శింగనమల మండలంలో టిడిపిని కష్టకాలంలో అన్ని తానై ముందుండి నడిపించిన నేతగా పేరు తెచ్చుకున్నారు.ప్రతిపక్షంలో టిడిపి వున్నప్పుడు పార్టీ కార్యక్రమాలన్ని దగ్గరుండి నడిపించడంతో పాటు నారా లోకేష్ చేపట్టిన యువగళంను శింగనమల మండలంలో విజయవంతం చేయడంలో దండు పాత్ర కీలకమని చెప్పవచ్చును. ఈ సందర్భంగా దండు శ్రీనివాసులు మాట్లాడుతూ తనకు మార్కెట్ యార్డు ఛైర్మెన్ పదవిని కేటాయించిన సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,మంత్రి నారా లోకేష్ ,శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ,అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ,టిడిపి పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ లకు ప్రత్యేక కృతజతలు తెలియజేశారు.
అదేవిధంగా తనతో పాటు పార్టీ కష్టకాలంలో వున్నప్పుడు పార్టీ కోసం తన వెంట నడిచిన టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు తన జీవితకాలంమంతా రుణపడి వుంటానని తెలియజేశారు.

## బిజెపి సుపరిపాలనపై నగరంలో ఇంటింటికి ప్రచారం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి పార్టీ కేంద్రంలో 11 ఏళ్ల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో గురువారం నగరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.నగరంలోని కమలానగర్ మండలంలోని బీరప్ప స్వామి గుడి నుంచి ఇంటింటికి బిజెపి నాయకులు, కార్యకర్తలు తిరుగుతూ 11 ఏళ్ల బిజెపి పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు, దేశ రక్షణ చేపట్టిన చర్యలను ప్రజలకు కరపత్రాల ద్వారా పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఇంత బాగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ దేశాన్ని అన్ని రంగాలలో ప్రధాని మోడీ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, ప్రపంచ దేశాలలో భారత్ ను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. దేశంలో కూడా ప్రజల భద్రత, పేదరిక నిర్మూలన, అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన అందిస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , కమలనగర్ మండల అధ్యక్షుడు చిత్రాల రాజేష్, ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి గారు, జిల్లా ఉపాధ్యక్షులు పామిశెట్టి నాగరాజు, బిఎంఎస్ ప్రసాద్, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షుడు రంజిత్ చౌహాన్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లోబుల శివ, మహిళా నాయకురాళ్లు దేవిరెడ్డి లక్ష్మీదేవి, మల్లీశ్వరి, స్థానిక నాయకులు విశ్వాచారి, కే ఎం శ్రీనివాసులు, నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన బోరు వేయిస్తున్నాం : ఎంపీడీవో

కదిరి రూరల్, మేజర్ న్యూస్ : మండలంలోని ముత్యాల చెరువు పంచాయతీ గ్రామంలో తాగునీటి సమస్య నెలకొంది. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం ఎంపీడీవో పోలప్ప, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ, పంచాయతీ కార్యదర్శి గ్రామాన్ని సందర్శించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తాగునీటి సమస్య పరిష్కారం కోసం నూతనంగా బోరు వేయించడంతో పాటు పైప్ లైన్ ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చడం జరుగుతుందని గ్రామస్తులతో పేర్కొన్నారు. వెంటనే చర్యలు చేపడు తున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.



## జిల్లా ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



తాడిపత్రి, మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ పుట్టినరోజు సందర్భంగా గురువారం తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఎస్పీ కార్యాలయంలో పుష్ప గుచ్ఛం అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిషలకు కృషి చేస్తున్నారని ఎస్పీ జగదీష్ ను కొనియాడారు. ఆయన మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏడిఏ

### – 10.65 మెట్రిక్ టన్నుల డెటెన్షన్



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొక్కంటి క్రాస్‌లో గురువారం ఎరువుల దుకాణాలను ఏడీఏ సనాతుల్లా, తహసీల్దార్ షాబుద్దీన్ తనిఖీ చేశారు. దుకాణాలలో స్టాక్ రిజిస్టర్‌లు, ఆన్లైన్ ఎంట్రీలను సరిచూసి నిల్వలలో వ్యత్యాసాలు ఉన్న 10.65 మెట్రిక్ టన్నుల ఎరువులను డెటెన్షన్ చేశారు. "ఎరువుల విక్రయంలో ఎటువంటి తప్పులు జరగకూడదు, నిబంధ నలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని ఏడీఏ సనాతుల్లా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోఏవో భారతి, పోలీస్ సిబ్బంది సుబ్బయ్య పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపుల తనిఖీ



అమడగూరు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను ఆర్డీవో ఆదేశాల మేరకు తాసిల్దార్ రామనాథరెడ్డి, వ్యవసాయ అధికారి వెంకటరమణ చారి గురువారం తనిఖీ చేశారు.పిఎసిఎస్, శ్రీ మహాలక్ష్మి ఫర్టిలైజర్ షాపుల్లో నిల్వ ఉన్న వాటి వివరాలను పరిశీలించారు. ఎరువులను రైతులకు ఎంఆర్పి ధరలకే విక్రయించాలని ఆదేశించారు. షాపుల ఎదుట తప్పనిసరిగా స్టాక్ బోర్డు, స్టాక్ రిజిస్టర్లు తప్పనిసరిగా సరిగా అప్డేట్ చేయాలి అని, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పట్టణాన్ని చెత్త రహితంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీదే

**పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీదే**
**- పట్టణ శానిటేషన్ వర్కర్స్, అధికారులతో పరిటాల శ్రీరామ్ సమావేశం**



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణా న్ని చెత్త రైతు పట్టణంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీదేనని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలో మీ సమస్య మా బాధ్యత కార్యక్రమంలో బాగంగా పలు వార్డులు సందర్శించినప్పుడు ప్రజలు అధిక భాగం శానిటేషన్ పై పలు ఫిర్యాదులు చేయగా వాటిపై స్పందించిన పరిటాల శ్రీరామ్ గురువారం ఎర్రగుంట సర్కిల్ లో గల తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పట్టణ మున్సిపల్ విభాగంలో గల శానిటేషన్ అధికారులు, సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు, శానిటేషన్ వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ అధికారులను, వర్కర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో శానిటేషన్ సమస్య తీవ్ర స్థాయిలో ఉందని దానిపై తక్షణమే ప్రతి ఒక్కరు దృష్టిసారించి పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచే బాధ్యతను అధికారులు వర్కర్లు తీసుకోవాలని వారికి సూచించారు. అదేవిధంగా పలుసమస్యలను అధికారులు, వర్కర్లు పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు. పలు సచివాలయాల్లో శానిటేషన్ సెక్రటరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెంటనే శానిటేషన్ సెక్రటరీ పోస్టులు భర్తీ చేయాలని అధికారులు పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు.స్పందించిన పరిటాల శ్రీరామ్ తక్షణమే మంత్రి సత్య కుమార్ దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరిస్తామని అంతలోపు ప్రతివార్డులోనూ శానిటేషన్ సమస్య లేకుండా చూడాలని పరిటాల శ్రీరామ్ అధికారులను వర్కర్లను కోరారు.

# ధర్మవరం 8వ వార్డులో విద్యుత్ దీపాల ఏర్పాటు

**- మంత్రి సత్య కుమార్ చొరవపట్ల స్థానికులు హర్షం**



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని 8వ వార్డు పర్యటన సందర్భంగా, స్థానిక నివాసితులు విద్యుత్ దీపాలు మరియు పోల్స్ లేని సమస్యను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి తెలియజేశారు. స్థానికుల సమస్యపై వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించి, సమస్యను తక్షణమే పరిష్కరించే చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. మంత్రి ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ అధికారులు గురువారం విద్యుత్ దీపాలు అమర్చే పనులను వేగవంతంగా ప్రారం భించారు. దీని వలన 8వ వార్డు నివాసితులకు రాత్రి వేళల్లో ఎదురవుతున్న చీకటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించ నుంది. ఈ కార్యక్రమంలో 8వ వార్డు బీజేపీ ఇంచార్జ్ జూటూరు వెంకటేష్ ప్రత్యక్షంగా పాల్గొని, పనులు సక్రమంగా జరు గుతున్నాయో లేదో స్వయంగా పర్య వేక్షిం చారు. మంత్రి పర్యటనలో స్థానిక సమస్యలకు వెంటనే స్పందించి పరిష్కారం చూపిన విధానం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తు న్నారు. ఈ సందర్భంగా జూటూరు వెంకటేష్ మాట్లాడుతూ, మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు ధర్మవరం ప్రజల అభివృద్ధి కోసం ఎప్పుడూ కృషి చేస్తున్నారు. స్థానిక ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడానికి ఇచ్చిన ప్రాధాన్యత వల్లే ఈరోజు 8వ వార్డు లో విద్యుత్ దీపాల ఏర్పాటు సాధ్యమైంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది, బిజెపి నాయకులు జూటూరు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో
# రౌడీషీటర్ దారుణ హత్య

**- అతి కిరాతకంగా నరికి చంపిన దుండగులు**
**- పోలీస్ స్టేషన్లో లొంగిపోయిన హంతకులు?**







**శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరంలో రౌడీ షీటర్ దారుణ హత్యకు గురయ్యారు. పట్టణంలోని పాడింది రోడ్డు నందు గల ఎల్ 2 ప్రాంతానికి చెందిన రౌడీషీటర్ బోయ లోకేంద్ర (26) ప్రత్యర్థుల చేతిలో దారుణంగా హతమయ్యారు. గురువారం సాయంత్రం 5.30 సమయంలో కొత్తపేట ప్రధాన సర్కిల్లో ఉండగా కొందరు దుండగులు వాహనంలో వచ్చి వేటకుడవలతో విచక్షణా రహితంగా తలపై నరకడంతో అక్కడికక్కడే మృతి చెందారు. హతుడు తలారి లోకేంద్ర అవివాయితుడు కాగా నేను తండ్రి భైరవుడు బొప్పాయి వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. మృతుడు తలారి లోకేంద్ర చిన్నతనం నుంచి అల్లరి చిల్లరిగా తిరిగేవాడిని స్థానికులు తెలిపారు. ఏడాది క్రితం 65 ఏళ్లవృద్ధుడు శ్రీనివాస్ రెడ్డిని 15 రూపాయల కోసం దారుణంగా హత్య చేయగా, మరో మహిళ రేప్ కేసులో నిందితుడుగా ఉన్నారు. నిత్యం జులాయిగా మారి గంజాయి బ్యాచ్ తో తిరిగేవాడని పోలీస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇతనిపై దాదాపు పలు కేసులు నమోదు అయినట్టు తెలుస్తోంది. నిత్యం ఇతరులతో ఘర్షణ పడుతూ దాడులు చేసేవాడని పోలీసు వర్గాల ద్వారా తెలుస్తోంది. గతంలో లోకేంద్ర చేతిలో హతమైన శ్రీనివాస్ రెడ్డి బంధువులే ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటారన్న అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు.

సంఘటనా స్థలంలో సీఐ నాగేంద్ర విచారణ....హత్య జరిగిన విషయం తెలుసుకున్న ఇన్చార్జి సిఐ నాగేంద్ర సంఘటనా స్థలానికి చేరుకొని హత్యకు గల కారణాలను విశ్లేషించారు. అక్కడే ఉన్న సిసి ఫుటేజ్ ద్వారా అసమయంలో ఎవరెవరు ఆ ప్రదేశంలో సంచరించారని విషయాన్ని విచారిస్తున్నారు. కాగా ఇప్పటికే హంతకులను పోలీసులు గుర్తించినట్లు సమాచారం.

**పోలీసు లేదుట లొంగిపోయిన నిందితులు?**

దారుణహత్యకు గురైన తలారి లోకేంద్ర హంతకులు పోలీస్ స్టేషన్లో లొంగిపోయినట్లు విశ్వసనీయ సమాచారం. లోకేంద్ర చేతులు హత్యకు గురైన శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులే ఈ హత్యలో పాల్గొంటున్నట్లు తెలుస్తోంది. బాలకృష్ణారెడ్డి అనే వ్యక్తితో పాటు మరికొందరు ఈ హత్యలో పాలు పంచుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. పోలీసు అదుపులో ఉన్న నిందితులను నేడో రేపో అరెస్ట్ చేసే అవకాశాలు ఉనట్లు తెలుస్తోంది.

**సంఘటనా స్థలానికి చేరుకున్న హరీష్ బాబు..**

పట్టణంలోని కొత్తపేట నందు బోయ లోకేంద్ర అతి గురైన విషయాలు తెలుసుకున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. హత్య ఎందుకు జరిగింది? ఇందుకు కారకులు ఎవరు అనే పోలీసులు అడిగి తెలుసుకున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ఏంటి కూటం ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత బోయ లోకేంద్ర అత్యంత దారుణంగా హత్య గురికావడం ధర్మవరం ప్రజలను ఆందోళనకు గురిచేసింది.

# మీడియా భవన్ ప్రారంభం

**- జర్నలిస్టుల సంక్షేమానికి మరో ముందడుగు**



**తాడిమర్రి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మీడియా భవన్ గురువారం ఘనంగా ప్రారంభమైంది. జర్నలిస్టుల దీర్ఘకాలిక ఆకాంక్షలకు అనుగుణంగా నిర్మించిన ఈ భవనాన్ని సుప్రమ ఫౌండర్ యర్రగంగు వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, సమాజానికి వాస్తవాలను తెలియజేయడంలో వారు పోషిస్తున్న పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు . తాడిమర్రి లో జర్నలిస్టులందరికీ ఒకే గొడుగు కింద ఒకే వేదికగా ఉండాలనే లక్ష్యంతో ఈ భవనాన్ని నిర్మించారు. ఈ భవనంలో వసతి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఈ సౌకర్యాలు జర్నలిస్టులు తమ వృత్తి నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవడానికి, సకాలంలో సమాచారాన్ని అందించడానికి ఉపయోగపడతాయిఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పుల్లయ్య , ప్రధాన కార్యదర్శి బాబు ప్రసంగించారు. జర్నలిస్టుల సంక్షేమానికి ఈ భవనం కేంద్రంగా ఉంటుందని, అనేక శిక్షణ కార్యక్రమాలు, సమావేశాలు ఈ వేదికపై నిర్వహించబడతాయని వారు తెలిపారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య బీమా వంటి విషయాలపై ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామని వారు వెల్లడించారు. ఈ భవన నిర్మాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ వారు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ జీవి నారాయణ, ధర్మవరం రెవెన్యూ డివిజన్ అధ్యక్షుడు జానపాటి మోహన్, ప్రధాన కార్యదర్శి అజయ్ చౌదరి , మండల అధ్యక్షుడు గుమ్మడం ఓబులపతి, మండల పాత్రికేయులు పాల్గొన్నారు.

# లేపాక్షి వీరభద్ర దుర్గ పాపనాశేశ్వర ఆలయ చైర్మన్ రమానందన్ స్వామి ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు



**హిందూపురం, మేజర్ న్యూస్:** వినాయక నిమజ్జన కార్యక్రమంలో లేపాక్షి వీరభద్ర దుర్గ పాపనాశశ్వర ఆలయ చైర్మన్ రమానందన్ స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం. హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి రమేష్ కుమార్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, ఇతర ప్రముఖులు, మిత్రమండలి ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం నిర్వహించారు. హిందూపురంలో వైభవంగా కొనసాగుతున్న వినాయక నిమజ్జన శోభాయాత్ర పట్టణంలో ఏర్పాటు చేసిన 160 వినాయక నిమజ్జనంలో ఆయా ప్రాంతాల్లో ఊరేగుతున్నాయి శోభాయాత్రను తిలకించడానికి వచ్చిన భక్తులకు లేపాక్షి ఆలయ టెంపుల్ చైర్మన్ రమానందం ఆధ్వర్యంలో పలుచోట్ల అన్నదాన కౌంటర్లు ఏర్పాటు చేశారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శోభాయాత్ర నడుస్తోంది. డీజే ల మూతతో పట్టణంలో కన్నుల పండుగగా వినాయక నిమజ్జన ఊరేగింపు నడుస్తోంది.

# బహుమతి అందజేత



**కదిరి, మేజర్ న్యూస్ :** పిఎం సూర్య గార్ ముఫ్త్ బిజిలి యోజన పథకం లో భాగంగా గురువారం కుటాగుళ్ల లో వుండే బాలరవికి 3 కె డబ్ల్యూఎస్ రూఫ్టప్ సోలార్ ఇన్స్టలేషన్ చేసుకోవడం జరిగింది. అందులో భాగంగా కదిరి డి2 సెక్షన్ ఏఈ చెన్న క్రిష్ణయ్య తనిఖీ చేయడం జరిగింది. అలాగే వినియోగ దారుడికి ఒప్పంద పత్రాన్ని అందచేయడం జరిగింది. 3 కే డబ్ల్యూ ఎస్ సోలార్ వేసు కోవడం 78000 వేలు సబ్సిడీ వస్తుంది. 25 సంవత్సరాలు కరెంట్ బిల్లు ఉండదని,ఇంటి అవసరాలకు పోనూ మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కు కనెక్ట్ చేయడం వల్ల అదనపు ఆదాయం కూడా ఉంటుది. సొంత ఇల్లు ఉన్న ప్రతి ఒక్కరూ సోలార్ ఇన్స్టాల్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే సోలార్ వేసుకొనే వినియో గదారులకి ఖచ్చితమైన బహుమతి వెండర్ ఎల్ ఎస్ అల్లాబకాశ్ అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కదిరి డి2 సెక్షన్ ఏఈ చెన్న క్రిష్ణయ్య ,లిఖిత్ కుమార్ రెడ్డి వెండర్ ఎల్ ఎస్ అల్లాబకాష్ షాబాజ్ ,అయాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## రత్నాకర్ జన్మదిన సందర్భంగా రక్తదానం



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్ జన్మదినం సందర్భంగా విద్యార్థులు రక్తదానం చేశారు. గురువారం శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పట్టణంలోని జానకి రామయ్య కళ్యాణ మండపంలో ఎంబీఏ కళాశాలకు చెందిన విద్యార్థులు రక్తదానం కార్యక్రమం లో పాల్గొన్నారు. పెద్ద ఎత్తున విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన విద్యార్థులను ట్రస్టు సభ్యులు రత్నాకర్ అభినందించారు. అనంతరం తోట్ల గంగాధర్ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో రత్నాకర్ పాల్గొని అందరికీ భోజనాలు అందజేశారు. ఇంతకు మునుపు హనుమాన్ కూడలిలో పలువురు అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ లను కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు భారీ గజమాలలను క్రేన్ ల ద్వారా రత్నాకర్ కు అలంకరించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మొక్కలను పంపిణీ చేశారు.

## చెత్త సేకరణలో అలసత్వం వద్దు

### - డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: గ్రామపంచాయతీలలో ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు చేపట్టడం, ఇంటింటి చెత్త సేకరణ లో పంచాయతీ కార్మికులు నిర్లక్ష్యం వహిం చొద్దని డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయు డు సూచించారు. గురువారం ఆయన అనంతపురం రూరల్ మండలం ఆలమూరు పంచాయతీలో పారిశుద్ధ్య పనులు, చెత్త సేకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీలో గార్బేజ్ వెహికల్ ద్వారా కార్మికులు ఇంటింటికి తిరిగి చేపడుతున్న చెత్త సేకరణను పరిశీలించి... స్థానికులతో మాట్లాడారు. చెత్త సేకరణను ప్రజలు కూడా తడి చెత్త, పొడి చెత్త, పాడైపోయిన ఎలక్ట్రిక్ వస్తువులను వేరువేరుగా పంచాయతీ కార్మికులకు అందించాలని సూచించారు. ఇంటింటి నుంచి సేకరించిన చెత్త సేకరణ కూడా కార్మికులను వెహికల్ ద్వారా చెత్త సంపద తయారీ కేంద్రానికి తరలించాలని సూచించారు.పరిసరాలు పరిశు భ్రంగా ఉండాలంటే ప్రతిరోజు పంచాయతీలో పారిశుద్ధ్య పనులను పక్కాగా చేపట్టాలని పంచాయతీ కార్యదర్శికి, కార్మికులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోవిందరాజులు, పరిస్థితి కార్మికులు పాల్గొన్నారు.

## కైలాస మోక్ష ధామం.. మారనున్న రూపురేఖలు



తాడిపత్రి, మేజర్ న్యూస్: కైలాస మోక్ష దామం రూపురేకలు మార్పు కోసం మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కైలాసమోక్షదామం ( హిందూ స్మశాన వాటిక)ను గురువారం జేసీ సం దర్శించారు. మౌలికల వసతుల కల్పనలో భాగంగా వివిధ అభివృద్ధి పనులు త్వరగా ప్రారంభిం చాలని సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. త్వరలో స్మశాన వాటిక రూపు రేఖలు మారుతున్నడంతో ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు, టిడిపి నాయకులు ఎస్వీ రవీంద్రారెడ్డి, హరినాథ్ రెడ్డి , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాలు ను గురు వారం తాసిల్దార్ జామసుల్లాఖాన్, మండల వ్యవసాయ అధికారిని లక్ష్మీ ప్రియ ఆధ్వ ర్యంలో తనిఖీలు చేపట్టారు. దుకాణాల్లో విక్రయ వివరాలు, బిల్లులు పరిశీలించారు. రైతులు ఎరువులు విక్రయ చేసినప్పుడు బిల్లులు చెలించాలని, కొన్ని అధిక ధరలకు విక్రయస్తే చర్యలు తప్పవని తెలిపారు. రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

### - కన్వీనర్ కల్లుమరి నాగరాజు



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నేడు నిర్వహించే విస్తృతస్థాయి సమావేశానికి కూటమి నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని మండల కన్వీనర్ కళ్ళు మరి నాగరాజు నాయకులకు సూచించారు. ఈ సమావేశానికి పరిశీలకులుగా తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ జయనాగేశ్వర్ రెడ్డి , ఎమ్మిగనూరు శాసన సభ్యులు జయప్రకాష్ హాజరవుతున్నారన్నారు.

## రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ బక్తర్‌కు ఘన సన్మానం

మడకశిర, మేజర్ న్యూస్: రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా మడకశిర పట్టణానికి చెందిన భక్తర్ ను కూటమి ప్రభుత్వం నియమించడంతో పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, కౌన్సిలర్ ఉమా శంకర్, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, మార్కెట్ డైరెక్టర్లు ఫయాజ్, బద్రీనాథ్, టిడిపి నాయకులు కాపు రామాంజనేయులు, శ్రీనివాసులు, బోయ రామాంజనేయులు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఘనంగా భక్తర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ భక్తర్ మాట్లాడుతూ:- కూటమి ప్రభుత్వం మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించినందుకు సీఎం చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు, టిటిడి బోర్డు మెంబర్ ,ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఎంపీ పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జిల్లా మైనార్టీ పెద్దలకు, టిడిపి నాయకులకు, కార్యక ర్తలకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు మాట్లాడుతూ :- మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్ టిడిపి పార్టీని గ్రామస్థాయి నుంచి బలపోతం చేసి గత



సార్వత్రిక ఎన్నికలలో టిడిపి గెలుపునకు కృషి చేశారన్నారు. గత ప్రభుత్వం లో ఎన్నో ఒడిదుడుకులకు ఎదురొడ్డి టిడిపి ని బలోపేతం చేశారన్నారు. గత ప్రభుత్వంలో భక్తర్ పై ఎన్నో అక్రమ కేసులు నమోదు చేశారని అక్రమ కేసులు భయపడకుండా తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేయడానికి కృషి చేశారన్నారు. అనంతరం టిడిపి నాయకులు, కార్యకర్తలు పూల మాలలు వేసి శాలువాలతో భక్తర్ ను ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనల్ను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా కట్టుబడి గౌస్ లాజమ్



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ దినోత్సవం పురస్క రించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వ హించే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు మండలం లోని అచ్చమియా పల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు కట్టుబడి గౌస్ లాజమ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయునిగా గుర్తించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు రావడం మరింత బాధ్యతలు పెంచిందని ఆయన పేర్కొన్నారు. ఇతను ఎంపీ పట్ల ఎంఈఓ లు సురేష్ బాబు, రమణ, ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేశారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ : వ్యక్తి మృతి



కదిరి, మేజర్ న్యూస్ : మున్సిపల్ పరిధిలోని కుటాగుళ్ల పులివెందు ల క్రాస్ వద్ద గురువారం రెండు ద్విచక్ర వాహనాల ఢీ కొనడంతో ముదిగుబ్బ మండలం నాగల గుబ్బల గ్రామానికి చెందిన రామాంజనే యులు నాయుడు (40) మృతి చెందారు. పోలీసులకు మృతుడి అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగల గుబ్బల గ్రామానికి చెందిన గురువారం గాండ్లపెంట మండలం లో ఆయనకు తెలిసిన వారు పెళ్లికి వెళ్తున్నట్లు ఇంటిలో సమాచారం ఇచ్చి వచ్చినట్లు పేర్కొన్నారు. కుటా గుల్ల వద్ద కదిరి పట్టణానికి చెందిన పౌజన్ అనే వ్యక్తి తన తమ్ముడి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొన్నాదని, తలకు తీవ్ర రక్త గాయమై ప్రభుత్వాసుపత్రికి తరలించలేక మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి అన్న రమణప్ప ఇచ్చిన ఫిర్యాదు మీరు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

## ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

మడకశిర, మేజర్ న్యూస్,: స్థానిక పట్టణంలోని ఆరేపేట లో ఏర్పాటు చేసిన శ్రీ లోకవినాయక సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం వినాయక నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ వేడుకలకు స్థానిక పట్టణ సిఐ నగేష్ బాబు హాజరయ్యి, ఎలాంటి అవాంఛనీ య ఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం తో సీఐ నగేష్ బాబుకు ఆరేపేట వినాయక భక్తాదులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా స్వామి వారి ఊరేగింపు లో పెద్దలు పిల్లలు ప్రతి ఒక్కరు నృత్యాలు చేస్తూ, భక్తిశ్రద్ధలతో మడకశిర చెరువులో వినాయకున్ని నిమజ్జనం చేశారు.



## సంకల్పం కార్యక్రమంపై అవగాహన



నల్లమాడ, మేజర్ న్యూస్ :సమాజంలో లింగ వివక్షత పై ప్రతి ఒక్కరూ తెలుసుకొని అవగాహన పాటించా లని గురువారం స్థానిక ఆశ్రమ పాఠ శాల నందు ఓబులదేవుల చెరువు సెక్టర్ సిడిపిఓ గాయత్రి దేవి మండలంలోని అన్ని అంగన్వాడి కార్యకర్తలు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం కల్పిం చారు. ఈ సందర్భంగానే మాట్లాడుతూ మహిళల పట్ల చులకన భావముతో చూడకూడదని బాల్య వివాహాలు చేయడం పట్ల భవిష్యత్తులో జరగబోయే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈనెల 4 నుండి 12వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వ హించడం జరుగుతుం దన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సత్యవతి అంగన్వా డి కార్యకర్తలు ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం



నల్లచెరువు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో గల శ్రీ యోగి వేమన ఆలయ అభివృద్ధి కోసం గ్రానైట్ టైల్స్ కోసం గురువారం మండల కేంద్రానికి చెందిన తలమర్ల లక్ష్మీనారాయణ రూ. 1,50,000 ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన లక్ష్మీనారాయణను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. మురళి, డివి వేణు,. నాగార్జున, పవన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన



నల్లమాడ, మేజర్ న్యూస్ :స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జన జాగృతి సంస్థ ఆధ్వ ర్యంలో గురువారం హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో భాగముగా హెచ్.ఐ.వి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి.ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసు కోవాలి, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి,సుఖ వ్యాధుల పట్ల వచ్చే విషయాలపై వివ రించారు. అందుకు అనుగుణంగానే హెచ్.ఐ.వి, ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఏ ఆర్ టి మందులు, ఏపీఎస్ ఏ సి ఎస్ యాప్ టోల్ ఫ్రీ నెంబర్ 1097 తెలియజేశారు. అంతే కాకుండా చెడు వ్యసనాలకు, డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలు అవగాహన కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. జన జాగృతి సంస్థ కదిరి ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు, ఓఆర్ డబ్ల్యు ఎస్ శ్రీవాణి, శిల్ప, పిఈఎస్ నల్లమాడ ఐసిటిసి కౌన్సిలర్ అక్బర్ భాష, ఎల్టి రాఘవేంద్ర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# టోకెన్ పద్ధతిలో యూరియా పంపిణీ..

## - యూరియా పంపిణీపై కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు.. - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** ఈ-క్రాప్ నమోదు ఆధారంగా టోకెన్ పద్ధతిలో యూరియా పంపిణీ చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో యూరియా మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంత మేరకు పంటలు సాగు చేసిన వివరాలు, ఆ పంటల జాబితా మరియు వాటికి అవసరమయ్యే యూరియా మోతాదును డివిజన్, మండల మరియు రైతు సేవా కేంద్రాల వారీగా నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో పంటలు సాగు చేసి యూరియా అవసర మున్న రైతులకు మాత్రమే యూరియా సరఫరా చేయాలని ఆదేశించారు. డివిజన్ స్థాయిలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల స్థాయిలో తహసీల్దార్ మరియు మండల వ్యవసాయ అధికారులు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, రైతు సేవా కేంద్రాల వారీగా నమోదు అయిన పంటల వివరాల ఆధారంగా ఎరువుల పంపిణీపై సమీక్ష చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మార్క్ ఫెడ్ నుండి ఎప్పటికప్పుడు స్టాక్ రైతు సీవా కేంద్రాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మార్క్ ఫెడ్ అధికారిని ఆదేశించారు. యూరియా తీసుకున్న వారే మరీ మరీ తీసుకోకుండా టోకెన్ పద్ధతిలో సరఫరా చేయాలన్నారు. ఈ-క్రాప్ లో నమోదు చేసుకున్నారా ? ఏ పంటలు సాగు చేశారు ? ఎన్ని ఎకరాలు సాగు చేశారు లాంటి వివరాలను తెలుసుకుని యూరియా ను రైతులకు అందించాలన్నారు.

ప్రస్తుతం స్టాక్ ఎంత ఉంది ఆ స్టాక్ ను ఎంతమందికి సరఫరా చేయగలం అనే ప్లాన్ ముందుగానే అధికారులు రూపొందించు కోవాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ ( ) కేంద్రాల నుండి పోర్టల్ నందు తప్పకుండా ప్రభుత్వం నిర్దేశించిన వివరాలను నమోదు చేయాలన్నారు. డిమాండ్ - సప్లై మేరకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్డీవోలు, వ్యవసాయ అధికారులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. పోలీసులు ఆకస్మికంగా తనిఖీ చేసి యూరియా నిల్వలలో తేడాలుంటే వెంటనే కేసులను నమోదు చేయాలన్నారు. యూరియా పంపిణీ పై కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు:- పుట్టపర్తిలోని డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. రైతులు తమకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవడానికి 9177768274, 9948224545. చరవాణి సంఖ్యలను సంప్రదించవచ్చునన్నారు. ఈ కార్యక్రమం లో జేసి అభిషేక్ కుమార్, రెవిన్యూ అధికారి సూర్యనారాయణ రెడ్డి, జిల్లా ఇంచార్జి వ్యవసాయ అధికారి రాము నాయక్,మార్క్ ఫెడ్ డిఎం గీతా, జిల్లా రవాణా అధికారి, జిల్లా లేబర్ అధికారి, జిల్లా పరిశ్రమల అధికారి నాగరాజు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి పాల్గొన్నారు.

# ప్రతి ఎకరాకు..ప్రతి గ్రామానికి తాగునీరు అందిస్తాం

## - పులివెందుల నియోజకవర్గానికి నీటి విడుదల - ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

## - కార్యక్రమానికి హాజరైన కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, పులివెందుల ఇన్చార్జి బీటెక్ రవి



**కదిరి రూరల్, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులు బాగుండా లన్న సంకల్పంతో ప్రతి ఎకరాకు, ప్రతి గ్రామానికి తాగునీటి అందించాలన్న సంకల్పంతో ఉన్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. గురువారం కదిరి రూరల్ మండలంలోని పట్నం గ్రామ సమీపాన కదిరి నియోజకవర్గంలోని తలుపుల మండలం, కడప జిల్లాలోని పులివెందుల నియోజ కవర్గానికి హెచ్ ఎన్ ఎస్ ఎస్ ప్రధాన బ్రాంచ్ కెనాల్ ద్వారా నీటి విడుదల కార్య క్రమానికి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి హాజరై నీటి విడుదల చేశారు. ఈ సందర్భం గానే గంగమ్మకు పూజలు నిర్వహించి, పసుపు, కుంకుమ సమర్పించి, కొబ్బరి కాయలు కొట్టి నీటిని విడుదల చేయడం జరిగింది. సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నంద మూరి తారకరా మారావు ప్రాజెక్ట్ నిర్మాణానికి శంకు స్థాపన చేయగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాజెక్ట్ను పూర్తి చేశారని తెలిపారు. నవ్యాంధ్రప్రదేశ్ లోని టిడిపి ప్రభుత్వ2.0 లో మొదలుపెట్టి పాల నలో పులివెందుల నియోజకవర్గానికి నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఇచ్చిన మాట మేరకు గత నెల 30న కుప్పం నందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృష్ణా జలాలకు జల హారతి పట్టడం జరిగిందన్నారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోవడంలేదని, పైగా జగన్మోహన్ రెడ్డి దండ వైఖరి ప్రదర్శించారని విమర్శించారు. చెర్లోపల్లి రిజర్వాయర్ ద్వారా కుప్పంకు నీటిని విడుదల చేశామని, అలాగే పులివెందుల నియోజకవర్గానికి సైతం నీరుస్తామని చెప్పామని, అయితే ఇక్కడ ప్రజలను రెచ్చగొట్టాలని చూశారని విమర్శిం చారు. రైతాంగం బాగుండాలన్న లక్ష్యంతోనే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలన్న సంకల్పమని అందులో భాగంగానే పులివెందుల రైతాంగం అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ఆ నియోజకవర్గానికి నీటిని విడుదల చేయడం జరిగినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

### ఎమ్మెల్యే కందికుంటకు అభినందనలు..

### పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి

కదిరి నియోజకవర్గంలోని పట్నం గ్రామం వద్ద హంద్రీనీవా మెయిన్ బ్రాంచ్ కెనాల్ ద్వారా పులివెందల నియోజకవర్గానికి నీటిని విడుదల చేయడం జరిగిందని, మా ప్రాంత రైతాంగం తరపున కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు అభినందనలు తెలియజేస్తున్నట్లు పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి అన్నారు. టిడిపి ప్రభుత్వానికి మా ప్రాంతానికి సాగునీరు ఇస్తే మంచి పేరు వస్తుందన్న వైసిపి రెచ్చగొట్టే ప్రయత్నాలు సైతం చేసిందని విమర్శించారు. ఈ నీటి విడుదల కార్యక్రమానికి ప్రత్యక్షంగా తాను పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని వివరించారు. కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమను సస్యశ్యామలం చేస్తున్నారని తెలిపారు. గత పులివెందుల జడ్పిటిసి ఎన్నికలలో టిడిపి జడ్పిటిసి అభ్యర్థి లతా రెడ్డి గెలుపు కోసం నల్లపరెడ్డిపల్లి, ఎర్రబెల్లి ప్రజలకు తాము హంద్రీనీవా ద్వారా నీటిని అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన హామీ మేరకు నేడు ఎర్రబల్లి చెరువుకు నీటిని నింపడం జరుగు తోందని తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు నీటిని అందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మా ప్రాంత రైతుల కోసం సహకరించి నీటి విడుదలకు కృషి చేసిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు ఎమ్మెల్యే మాధవి రెడ్డి తెలిపారు. గత 20 సంవత్సరాలుగా ఒకే పార్టీ రైతులను మోసం చేసిందని, కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హంద్రీనీవా ద్వారా పులివెందుల నియోజకవర్గానికి సైతం నీరు అందించి రైతాంగం అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, జనసేన ఇంచార్జ్ భైరవ ప్రసాద్, బ్లూ మూన్ శివశంకర్, మహిళా నాయకురా లు పర్వీన్ భాను, తలుపుల మండల నాయకుడు శంకర్, హంద్రీనీవా అధికారులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట

## పుట్టపర్తిని ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా మారుద్దాం

### - ఎమ్మెల్యే పల్లె సింధూర



పుట్టపర్తి. మేజర్ న్యూస్: పుట్టపర్తి మున్సిపాలిటీని ప్లాస్టిక్ రహితంగా మారుద్దామని ఎమ్మెల్యే పల్లె సింధూర పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి ప్లాస్టిక్ రహిత పుట్టపర్తి మున్సిపాలిటీగా మారుద్దామని పేర్కొంటూ గురువారం పుట్టపర్తి పట్టణ మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోస్టర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. పుట్టపర్తి పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి ప్లాస్టిక్ రహిత పుట్టపర్తి మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. పట్టణంలో ఫ్లెక్సీలు కూడా నిషేధించాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిల్లు విక్రయాలు పూర్తిగా నిషేధించేలా ప్రజల్లో అధికారులు చైతన్యం తీసుకురావాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని బాగా తగ్గిస్తూ వాటిని పూర్తిగా నిషేధించేలా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్లాస్టిక్ వాడకం ఎంతో ప్రమాదకరమని దీనివల్ల క్యాన్సర్ వంటి జబ్బులు ఇతర వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని సూచించారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి జనపనార సంచులు, బట్ట బ్యాగులు ప్రత్యేకంగా వాడితే ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. ఇకపై పుట్టపర్తి మున్సిపాలిటీలో ప్లాస్టిక్, ఫ్లెక్సీలు వాడకం పూర్తిగా నిషేధించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర సూచించారు. ఈనెల 9వ తేదీ నుంచి పుట్టపర్తి మున్సిపాలిటీలో సింగల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తున్నట్టు కమిషనర్ క్రాంతి కుమార్ పేర్కొన్నారు.

## సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభను విజయవంతం చేద్దాం

**- ధర్మవరం నుంచి మన భాగస్వామ్యం అందరికంటే ఎక్కువగా ఉండాలి**
**- పార్టీ శ్రేణులకు టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపు**



**శ్రీసత్యసాయి జిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ఈనెల 10న అనంతపురం వేదికగా జరగబోయే సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభను విజయవంతం చేయాలని.. పార్టీ శ్రేణులకు ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంకి సంబంధించి ఆయన పార్టీ ముఖ్య నాయకులతో ధర్మవరంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. 10వ తేదిన సభకు ఎంత మంది వెళ్లాలి.. దీనికి ఇప్పటి నుంచి ఎలాంటి సన్నాహకాలు చేయాలన్న దానిపై చర్చించారు. పార్టీ నాయకుల అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో కీలకంగా ఉన్న సూపర్ సిక్స్ ను ఏడాది కాలంలో విజయవంతంగా అమలు చేసిన ప్రభుత్వం మనదన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా ప్రజలకు నేరుగా మేలు చేకూర్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేశారన్నారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మెగా డీఎస్సీ వంటివి అమలు చేయడం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ ఆనందాన్ని మన జిల్లాలోనే పంచుకోవాలని పార్టీ పెద్దలు నిర్ణయించినట్లు శ్రీరామ్ తెలిపారు. గతంలో మనం చెప్పిన ప్రకారం జిల్లాలో 14నియోజకవర్గాల్లో గెలుస్తామన్నామని.. ఇది చేసి చూపించామన్నారు. ఇప్పుడు మనం ఈ సభను కూడా విజయవంతం చేసే బాధ్యత తీసుకోవాలన్నారు. సభకు ఇంకా 5రోజులు సమయం ఉన్నందున జన సమీకరణపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి కో-ఆర్డినేషన్ కమిటీని కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇందులో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఏపీఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రభాకర్, ధర్మవరం అబ్జర్వర్ నాగేంద్ర ప్రసాద్ ఉన్నారన్నారు. వీరితో కూడా రెండు రోజుల్లో సమావేశం ఉంటుందని శ్రీరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, సందా రాఘవ, మహేష్ చౌదరి, పురుషోత్తం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అరాచక శక్తులకు ధర్మవరంలో చోటు లేదు

**- హత్య ఘటనపై మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆగ్రహం**
**- పోలీసులకు కఠిన ఆదేశాలు**



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలో గురువారం సాయంత్రం చోటుచేసుకున్న ఘోర హత్యా ఘటన స్థానికంగా కలకలం రేపింది. కేతిరెడ్డి కాలనీకి చెందిన తలారి లోకేంద్ర (మృతుడు), అనేక క్రిమినల్ కేసుల్లో నిందితుడిగా, ధర్మవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్‌గా నమోదు అయ్యాడు. అతని మీద గతంలో ఒక మహిళా హత్య కేసుతో పాటు మరొక హత్య కేసు సహా పలు క్రిమినల్ కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.ఈ రోజు జరిగిన ఘటనలో, గతంలో లోకేంద్ర చేతిలో ప్రాణాలు కోల్పోయిన శ్రీనివాసులరెడ్డి కుమారుడు బాలకృష్ణరెడ్డి, ప్రతీకారం తీర్చుకోవాలనే ఉద్దేశ్యంతో లోకేంద్రపై దాడి చేసి హత్య చేసినట్లు ప్రాథమిక సమాచారం. ఘటన చోటుచేసుకున్న వెంటనే మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం, ఈ విషయం పై వెంటనే మంత్రి సత్య కుమార్ యాదవ్ కి మరియు పోలీస్ ఉన్నతాధికారులకు సమాచారం అందజేశారు. ఈ ఘోర ఘటనపై మంత్రి సత్య కుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మవరం పట్టణంలో అరాచక శక్తులకు అస్సలు చోటు ఇవ్వబోమని మంత్రి స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మరల జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ధర్మవరం పోలీస్ అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రజల భద్రతకు విఘాతం కలిగించే ఎవరికైనా ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ధర్మవరం పట్టణ ప్రజల్లో ఈ ఘటన ఆందోళన కలిగించినప్పటికీ, పోలీస్ అధికారులు తక్షణమే రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన వెనుక ఎవరు ఉన్నా వారిని వదిలిపెట్టబోమని, పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి నిజానిజాలు వెలికితీస్తామని పోలీసులు హామీ ఇచ్చారు.

## 16వ రోజు హోరాహోరీగా సాగిన క్రికెట్ టోర్నీ





**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని ఆర్డిటి మైదానంలో గురువారం జరిగిన అటల్ బిహారీ వాజ్‌పాయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 16వ రోజు పోటీలు హోరాహోరీగా కొనసాగాయి. ఈ రోజు జరిగిన మూడు ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లలో ఆరు జట్లు తమ ప్రతిభను ప్రదర్శించాయి. మొదటి మ్యాచ్ వేణు వారియర్స్ మరియు గొట్లూరు జట్ల మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌కు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు టాస్ వేసి ఆరంభం చేశారు. ఆరంభం నుంచే రెండు జట్లు సమానంగా పోటీపడగా, వేణు వారియర్స్ జట్టు 83/5 వికెట్ల నష్టానికి సాధించింది. అనంతరం బరిలోకి దిగిన గొట్లూరు జట్టు 88/7 స్కోరు చేసి 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. గొట్లూరు జట్టు ఆటగాడు చైతన్య కుమార్ ఈ పోరులో తన అద్భుత ప్రతిభతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. రెండవ మ్యాచ్ ఫ్రెండ్స్-లెవెన్స్ మరియు సోమందపల్లి-లెవెన్స్ జట్ల మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌ను సీనియర్ క్రికెట్ ప్లేయర్ విశ్వనాథ్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ పోరులో ఫ్రెండ్స్-లెవెన్స్ జట్టు 72 పరుగులకే ఆలౌట్ కాగా, సోమందపల్లి-లెవెన్స్ జట్టు కేవలం 4 వికెట్లు కోల్పోయి 78 పరుగులు సాధించి సులువుగా విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన కుమార్ (సోమందపల్లి-లెవెన్స్)కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. మూడవ మ్యాచ్ డ్రాగన్-లెవెన్స్ మరియు తారక్-లెవెన్స్ జట్ల మధ్య ఉత్కంఠభరితంగా సాగింది. ఈ మ్యాచ్‌ను ధర్మవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ అరుణశ్రీ టాస్ వేసి ప్రారంభించారు. డ్రాగన్-లెవెన్స్ జట్టు బ్యాటింగ్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి 134/4 పరుగులు చేసింది. సమాధానంగా బ్యాటింగ్ చేసిన తారక్-లెవెన్స్ జట్టు 100/4 పరుగులకే పరిమితమై, డ్రాగన్-లెవెన్స్ జట్టు 34 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ పోరులో చైతు (డ్రాగన్-లెవెన్స్) తన అద్భుతమైన ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకున్నాడు.

మ్యాచ్‌ల అనంతరం విజేత జట్లకు మరియు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికైన ఆటగాళ్లకు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, బీజేపీ నాయకులు అనుగుతి రమణ, పెద్దకోట్ల ఆనంద్, కొంక నాగార్జున మరియు సీనియర్ క్రికెట్ ప్లేయర్ విశ్వనాథ్ జ్ఞాపికలు అందజేశారు.

## ఘనంగా తెదేపా పార్టీ కన్వీనర్ జన్మదిన వేడుకలు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** తెదేపా పార్టీ సీనియర్ నాయకుడు, మండల పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం తమ అభిమానులు నాయకులు మధ్య ఘనంగా నిర్వహించారు.. మండలానికి సంబంధించిన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆయన కు పూలమాలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు.. జన్మదిన వేడుకలలో భాగంగా పార్టీ సీనియర్ నాయకులు మాకాని వెంకటేశులు, దొడగట్ట రామాంజనేయులు, సోమలాపురం శంకర్, నాగలాపురం యువ నాయకుడు గోవింద్, వన్నూరు స్వామి, పులకుర్తి మంజు, చెర్లపల్లి మల్లికార్జున గౌడ్, బోయ నాగ, గుల్లెప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ నూతన కమిటీ ఎంపిక

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలం కేంద్రంలోని ఎం.పి. పి .ఎస్ పాఠశాలలో జరిగిన కార్యవర్గ సమావేశంలో డి . హీరేహాళ్ మండల ఏపీటీఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులుగా శ్రీమతి కే.ఎన్ .పద్మశ్రీ , ప్రధాన కార్యదర్శిగా బి.జాఫర్ గౌరవాధ్యక్షులుగా ఆర్ శ్రీనివాసులు ఉపాధ్యక్షులుగా వి.దేవరాజ్ నాయక్, డి ప్రభాకర్ ,సి.చన్నవీర స్వామిలను, కోశాధికారిగా పి రవీంద్రనాథ్ ను, కార్యదర్శులుగా జి. తిప్పేస్వామి, ఎస్ పార్వతి, జి బసన్న లను ఆడిట్ కమిటీ సభ్యులుగా ఎన్. స్వామినాథరెడ్డి, వై కృష్ణ లను జిల్లా కౌన్సిలర్లుగా ఆర్.శ్రీనివాసులు బి .ఆర్. సురేష్, పి మాధవి లత ,ఎస్ పార్వతి, హాలకుందప్ప ,కే మనోహర ,కే గంగాధర జి బసన్న తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పై ఎన్నికలకు జిల్లా ఉపాధ్యక్షులు అయిన గౌని మోహన్ రెడ్డి గారు ఎన్నికల అధికారిగా వ్యవహరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వము వెంటనే ఉపాధ్యాయుల సమస్యలపై స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ అమలు చేయాలని , ఎం టి ఎస్ .కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, వెంటనే పిఆర్సి కమిషన్ ను నియమించాలని ,30% మధ్యంతర భృతి ప్రకటించాలని ఆర్థిక మరియు ఆర్థికేతర సమస్యలన్నిటిని కూడా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.




## ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడండి..

**ఓట్ల చోరీపై చేసుకోవాలని రాష్ట్రపతికి ఎన్ ఎస్ యు ఐ ఉత్తరాలు...**




అనంతపురం విద్య మేజర్ న్యూస్ ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరి, జాతీయ కార్యదర్శి రాజీవ్ గాంధీ ఆదేశాల మేరకు ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఓబులేసు ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుతూ రాష్ట్రపతికి పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల హాజరయ్యారు. రాష్ట్రపతి జోక్యం చేసుకొని డిజిటల్ ఓటర్ జాబితాన్ని ప్రచురించాలని, ఓట్ల చోరీ జరగకుండా ఆపడానికి తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. దేశ భావి భారత పౌరులైన వందలాది మంది విద్యార్థులు పోస్ట్ కార్డు ద్వారా తమ డిమాండ్లను భారత రాష్ట్రపతికి పంపడం జరిగిందని నరేష్ తెలిపారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు వినోద్ కుమార్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.




## మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఆర్థిక సహాయం

అనంతపురం, మేజర్ న్యూస్ : రుద్రంపేట పంచాయతీ చంద్రబాబు నగర్ లో మిలాద్ ఉనబి పండుగ సందర్భంగా మజీద్ ఏ రహమత్ కమిటీ మెంబర్లకు 12 ,000/-అక్షరాల 12 వేల రూపాయల చెక్కును ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ కమిటీ వారు వైయస్సార్సీపి ఎంపీటీసీ మహబూబ్ బీ చేతులమీదుగా మజీద్ రహమత్ కమిటీ సభ్యులకు అందజేశారు. ఎంపీటీసీ మహబూబ్ బీ మాట్లాడుతూ ముందుగా వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డికి రాష్ట్ర ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహమ్మద్ ప్రవక్త వారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని ప్రార్థన చేయించారు. ఈ మంచి కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాధిక్ రహమతే మజీద్ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## నిస్సహాయ కుటుంబానికి సహాయం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చాటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్ పర్సన్ డాక్టర్.ఎస్. నిర్మలమురళి చేతుల మీదుగా నిస్సహాయ కుటుంబానికి చెందిన చిన్నారులకు పది వేల విలువచేసే నిత్యవసర సరుకులతో పాటు రూ. 5000 నగదును అందించారు. అనంతపురం రాజీవ్ కాలనీ పంచాయతీ గణేనాయక్ కాలనీకి చెందిన లక్ష్మమ్మ ముగ్గురు చిన్నారులతో జీవనం సాగిస్తోంది. ఈ చిన్నారుల తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. చిన్నారులను తల్లి వదిలేసి వెళ్లిపోయింది. అనాథ చిన్నారులు ముగ్గురు మిగలడంతో తమ నానమ్మ ఆయిన లక్ష్మమ్మతో కలిసి ఉంటున్నారు. వారి ఆర్థిక పరిస్థితిని గమనించిన నిర్మలమురళి బాధ్యతగా గురువారం పదివేల విలువచేసే నిత్యవసర సరుకులతో పాటు రూ. 5000 నగదును పుట్టినిల్లు ఆశ్రమంలో అందించారు. ట్రస్ట్ సభ్యులు ప్రవాస భారతీయులు మా అన్నయ్య కల్లమడి రవీంద్రనాథ్, వారి సతీమణి రమాదేవి, వారి కుమార్తె సుచరిత పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భాద్రపద మాసం ద్వాదశి సందర్భంగా భక్త వరదుని కళ్యాణం

అనంతపురం, మేజర్ న్యూస్ : పవిత్ర చాతుర్మాస సందర్భంగా సాయి ట్రస్ట్ అద్యక్షుడు డా.విజయసాయి కుమార్ 18వ చాతుర్మాస దీక్షలో భాగంగా చతుర్మాసం లోని 8 ద్వాదశి లలో 8 విశేష కళ్యాణాలను నిర్వహించదలచారు. అందులో భాగంగా భాద్రపద మాసం శుక్ల పక్షంద్వాదశి నాడు ఈ దినం భక్త వరదుని శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణాన్ని తపోవనం లోని శివశక్తి సాయి దేవాలయం లో నేత్రపర్వంగా నిర్వహించారు. ఉదయం శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి సుప్రభాత సేవ తో ప్రారంభమై అనంతరం అభిషేకం,విశ్వక్షేన ఆరాధన లిశ్రీ లక్ష్మీ నరసింహ ల స్వామి వారి కళ్యాణాన్ని మనూరు నాగరాజు స్వామి పర్యవేక్షణలో సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ నిర్వహించారు. అనంతరం ప్రసాద వినియోగం, ప్రభుత్వ ఆసుపత్రి, వివిధ ప్రాంతాలలో నారాయణ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దేవాలయ ధర్మకర్త శ్రీరాములు, దేవేంద్ర, రాఘవేంద్ర, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. చాతుర్మాస మాసంలో ఎనిమిది ద్వాదశలో జరిగే విశేష కళ్యాణంలకు శ్రీమతి వై రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ మాతృమూర్తి ఒక్కరే ఆర్థిక సహాయం అందిస్తున్నారు.



# రహదారి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించరా..?

**– అధికారులను నిలదీసిన కౌన్సిలర్.. – పార్క్ నిర్మాణం వల్ల సాయి నగర్ కు ముప్పు తప్పదు..**

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డులో ఇటీవల వేసిన సిమెంటు రహదారుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించరా అని కౌన్సిలర్ సూర్యనారాయణ ప్రశ్నించారు. గురువారం పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ తుంగ ఓబులపతి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ సూర్యనారాయణ మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం తన వార్డు పరిధిలో సిమెంటు రహదారి నిర్మించారని, ఎమ్మెల్యే భూమి పూజ చేసిన ప్రాంతంలో రహదారి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించి ఇతర ప్రాంతాలలో ఎందుకు నాణ్యత ప్రమాణాలు పాటించలేదని అధికారులను ప్రశ్నించారు. ఎగుడు దిగుడుగా రహదారి నిర్మాణం, పలుచోట్ల గుంతలతో పనులు చేపట్టి వదిలివేసారని, ఈ విషయంపై నిర్మాణ పనులు పర్యవేక్షిస్తున్న ఇంజనీరింగ్ అధికారిని ప్రశ్నించినప్పటికీ ఎలాంటి సమాధానం లభించకపోగా నిర్మాణాలు కూడా నాణ్యతగా జరగలేదన్నారు. పట్టణంలోని స్టేట్ బ్యాంక్ వీధిలో రహదారులపై వర్షపు నీటితో పాటు డ్రైనేజీ నీరు నిల్వ కావడంతో ఆ ప్రాంతంలో దుర్వాసన వెదజల్లు తోందని, ఆ ప్రాంతవాసులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ఎందుకు స్పందించడం లేదని కౌన్సిలర్ ప్రశ్నించారు. మున్సిపాలిటీ పరిధిలో విష జ్వరాలు విస్తృతంగా ఉన్నప్పటికీ పరిశుభ్రత పాటించడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. విష జ్వరాలు అధికంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో దోమల నివారణకు మున్సిపాలిటీ వ్యాప్తంగా ఫాగింగ్ చేయించాలని, సత్యసాయి బాబా జయంతి వేడుకల సందర్భంగా తాగునీటి సమస్యలు, డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. చిత్రావతి బ్రిడ్జి సమీపంలో నదిలో పార్కు నిర్మాణం జరుగుతోందని, నదికి వరద



ప్రవాహం అధికంగా వచ్చినప్పుడు సాయి నగర్ ప్రాంతానికి ముప్పు తప్పదని వైస్ చైర్మన్ తిప్పన్న వాపోయారు. మూడు సంవత్సరాల క్రితం చిత్రావతి నది భారీ స్థాయిలో ప్రవహించడంతో సాయి నగర్ లోని పలు ప్రాంతాలలోకి వరద నీరు అధికంగా చేరిందని, ప్రస్తుతం నదీ పరివాహక ప్రాంతంలో నిర్మిస్తున్న పార్క్ నిర్మాణం వల్ల భవిష్యత్తులో ముప్పు తప్పదని, ఇరిగేషన్ అధికారులు నదిలో పార్క్ ఎందుకు నిర్మాణం చేపడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. సచివాలయ సిబ్బంది పెన్షన్ల పంపిణీతో పాటు ఇతర కార్యక్రమాలలో స్థానిక కౌన్సిలర్లను పరిగణలోకి తీసుకోలేదని, కనీసం కౌన్సిలర్లను గుర్తించడం కూడా లేదని గోకులం కౌన్సిలర్ పల్లా వెంకట రమణమ్మ పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో వీధి దీపాలు వెలగడం లేదని కౌన్సిలర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కమిషనర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ వీధి దీపాల ఏర్పాటుకు టెండర్లు పిలిచినప్పటికీ ఎవరూ ముందుకు రావడంలేదని, వచ్చే కౌన్సిల్ సమావేశం లోపు అన్ని ప్రాంతాలలో వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని, వీధి దీపాలు ఏర్పాటు చేసిన తర్వాతనే కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామన్నారు.

## ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి మినహాయించాలి

**– ఎస్టియు డిమాండ్**



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఉపాధ్యాయులను కేవలం బోధనకు మాత్రమే పరిమితం చేయాలని ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోనంకి చంద్రశేఖర్ డిమాండ్ ప్రభుత్వాన్ని చేశారు . పుట్టపర్తి మండలం పుట్టపర్తి ప్రాథమిక ,ఉన్నత పాఠశాల, జగరాజుపల్లి ఉన్నత పాఠశాల పెడపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల నిడిమామిడి ,బత్తలపల్లి పాఠశాలలను సమస్యల సేకరణ సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనేతర పనులనుండి మినహాయిస్తాం అంటూనే మరిన్ని బోధ నేతల పనులను ప్రభుత్వం ఉపాధ్యాయులకు కేటాయిస్తున్నదని, ముఖ్యంగా ఏకోపాధ్యాయ పాఠశాల ఉపాధ్యాయులు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆన్లైన్ నమోదు కార్యక్రమాల నుంచి ఉపాధ్యాయులను మినహాయించి సిఆర్ఎంటి లేదా కంప్యూటర్ ఆపరేటర్ని ప్రతి క్లస్టర్ కు కేటాయించి ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి మినహాయించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ఎస్ టి యు ఆర్థిక కమిటీ జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు సంపత్ కుమార్ జిల్లా కార్యదర్శి వెంగమ నాయుడు జిల్లా కౌన్సిలర్స్ శ్రీనివాసులు ,వెంకటేష్, నాగేంద్ర, భక్తవత్సల నాయుడు , ఉపాధ్యాయులు శంకర్ నారాయణ, శంకర్ రెడ్డి ,మురళి, హరిప్రసాద్, విక్రమ్ కుమార్ ,ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోయిన లారీ



కదిరి రూరల్, మేజర్ న్యూస్:కదిరి రూరల్ మండలంలోని కాలసముద్రం సమీపంలో లారీలో డ్రైవర్ వంట చేస్తుండగా మంటలు తినరేగాయి. దీనితో ఒక్కసారిగా లారీ ఎంత మంటలు వ్యాపించడంతో డ్రైవర్ అప్రమత్తమై లారీ నుండి కిందకు దూకేశాడు. మంటలకు లారీ పూర్తిగా కాలిపోయింది. ఈ లారీ తమిళనాడుకు రాష్ట్రానికి చెందినదిగా డ్రైవర్ తెలిపారు.

## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

**– డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం ద్వారా పోలీసులు దర్యాప్తు**



అమడగూరు, మేజర్ న్యూస్ : మండలంలో మారుతి పురం దగ్గర కర్ణాటకకు చెందిన వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడు. కర్ణాటక లోని దేవర వంక గ్రామానికి చెందిన ముత్తప్ప అనే వ్యక్తి మిలటరీ భావి సమీపాన పడి ఉన్న మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. మృతి చెందిన వ్యక్తి తల, గొంతు పై రక్త గాయా లు ఉండడం, ద్విచక్ర వాహనం పక్కనే ఉండటాన్ని గుర్తించిన పోలీసులు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం ద్వారా పరిశీలించారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, నల్లమాడ సీఐ నరేందర్ రెడ్డి, ఓబులదేవరచెరువు ఎస్సై మల్లికార్జున రెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించారు. కర్ణాటకకు చెందిన ముత్తప్ప అమడుగూరు మండలం మారుతిపురం గ్రామ సమీపాన 5 ఎకరాల పొలం కొనుగోలు చేసి వ్యవసాయం చేసుకుంటూ అక్కడే ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో అతను మృతి చెందడం, దీనికి తోడు అతని శరీరంపై గాయాలు ఉండడం పై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. భూమికోసం, నగదు కోసమా? హత్య చేశారా? లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? అన్న కోణంలో పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కిశోర వికాసంపై అవగాహన



అనంతపురం, మేజర్ న్యూస్ : స్త్రీ శిశు సక్షేమ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని కస్తూర్బా పాఠశాలలో గురువారం కిషోరీ వికాసం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి ఎం ఎస్ కె మాధవి లత లు విద్యార్థులకు అవగాహన కల్పించారు. తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. అపరిశుభ్రత వల్ల అనేక వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని వాటి నుంచి రక్షణ పొందాలంటే తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. వివాహ వయస్సు వచ్చేంతవరకు వివాహం చేసుకోరాదని వారికి వివాహ వయస్సు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ లక్ష్మీనరసమ్మ ఏఎన్ఎం నీలావతి తదితరులు పాల్గొన్నారు.




## వ్యాయామం, ఆహారంలో మార్పులతో పీసీఓడీని తగ్గించవచ్చు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: సరైన వ్యాయామం చేయకపోవడం, జీవనశైలిలో మార్పులు, జంకు ఫుడ్ తినడంతోనే పీసీఓడీ వస్తుందని, దీనివల్ల అమ్మతనం పొందడం కష్టమవుతుందని శ్రీ వర్ష హాస్పిటల్ ఎండీ జనరల్ ఫీజిషన్ డా. సుప్రజ చౌదరి వివరించారు. గురువారం నగరంలోని స్థానిక యస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆదేశాలమేరకు మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో పీసీఓడీ ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డా. సుప్రజ చౌదరి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ అండాశయం నుంచి అండం విడుదల కాకుండా ఉండిపోవడంతో నెలసరి రాదు అందువల్ల అండాశయంలో అండం ఉండటంతో దాని చుట్టూ నీరు చేరి బుడగలు వస్తాయన్నారు.ఇది అండాశయాలు వాపు మరియు పెద్దవి కావడానికి కూడా దారితీస్తుందని, దాన్నేపీసీఓడీగా చెబుతాం అన్నారు . ఇది జీవన శైలిలో మార్పులతోనే వస్తుందని నెలసరి అస్తవ్యస్తంగా మారుతుందని దీనివల్ల అవాంఛిత రోమాలు వస్తాయని తెలిపారు.ఇది ఎందుకువస్తుందంటే వ్యాయామం తగ్గిపోవడం, ఫాస్ట్ఫుడ్, జంకుఫ్ఫుడ్, మైదా వినియోగం పెంచడంతో ఈ సమస్య వస్తుందని ఎక్కువ మందికి నెలసరి తక్కువగా వస్తుందని దీనివల్ల గర్భధారణ ఆలస్యం కావడంతో పాటు వచ్చినా నిలవడం కష్టంగా ఉంటుందని మధుమేహం, అధిక రక్తపోటు, ఊబకాయం,గుండె జబ్బులు వస్తాయని తెలిపారు.అంతేకాకుండా విద్యార్థులడిగె ప్రశ్నలకు సమాదానాలు వివరించారు.ఈ కార్యక్రమంలో యోగ అండ్ వెల్నెస్ కోచ్ డా.గుర్రప్ప మాట్లాడుతూ ప్రతి రోజు ఎక్సర్సైజ్ చేయాలి. నడక వేగం పెంచాలి. సైక్లింగ్, ఈత చేయాలిమరియు తీపి పదార్థాలు తినాకూడదని ప్రోటీన్లు ఎక్కువగా తీసుకోవాలని రోజూ రెండు గుడ్ల తెల్లసొన, రెండు పూటలా పప్పు తినాలని అంతేకాకుండా మానసిక ఒత్తిడి తగ్గించుకుంటే పీసీఓడీని తగ్గించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్,మహిళా సాధికారత విభాగం కన్వీనర్ యం.నాజ్మాబేగం, నాగలక్ష్మి, లక్ష్మీరంగమ్మ, పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకుని నిమజ్జన వేడుకలు




మడకశిర రూరల్ న్యూస్ : మండల పరిధిలోని ఎగువ రామగిరి గ్రామంలో గురువారం వినాయకుని నిమజ్జనం వేడుకలను సిద్దేశ్వర వినయక ర బలగ వక్కలిగ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా గురువారం 9వ రోజు సందర్భంగా స్వామివారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం నిమజ్జన వేడుకలలో భాగంగా పెద్దలు, యువత నృత్యాలు చేస్తూ, భక్తిశ్రద్ధలతో స్వామివారిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

## హలో రజక – చలో వైజాగ్

### రజకుల ఆకాంక్ష సభ- 2 విజయవంతం చేద్దాం..

### – రజక కార్పొరేషన్ డైరెక్టర్ వై రామాంజనేయులు



తాడిపత్రి, మేజర్ న్యూస్: వైజాగ్ లో జరిగే రజకుల ఆకాంక్ష సభను విజయవంతం చేద్దామని రాష్ట్రవ్యాప్తంగా రజకులకు రజక కార్పొరేషన్ డైరెక్టర్ వై. రామాంజనేయులు గురువారం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విశాఖపట్నం చిల్డ్రన్స్ ఆడిటోరియం నందు ఈనెల సెప్టెంబర్ 7న ఉదయం 10 గం, నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. రజకుల సమస్యల పరిష్కార కోసం కీలక వేదికగా ఈ సభ నిలుస్తున్నారు. సభ కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,ప్రజాప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటయ్య ప్రభుత్వం రజకుల సమస్యల పరిష్కారం దిశగా ముందడుగు వేస్తుందన్నారు. ఈ తరుణంలో రజక వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ తరపున కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తునం అన్నారు.

# మొహమ్మద్ ప్రవక్త జన్మదిన ఉరుసు గంధం ఊరేగింపు

### – జిలాన్ కుటుంబం నుంచి 200 ఏళ్లుగా ఉరుసు గంధం మహోత్సవం

### – ముఖ్యఅతిథిగా హాజరైన నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు కేఎం షకీల్ షఫీ

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలో మొహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఉరుసు మహోత్సవానికి సంబంధించి గంధం ఊరేగింపు కార్యక్రమాన్ని గురువారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు కేఎం షకీల్ షఫీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నగరానికి చెందిన జిలాన్ వారి గృహం నుంచి ప్రతి ఏటా మొహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఉరుసు నిర్వహణతో పాటు గంధం ఊరేగింపు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. వారి కుటుంబం పూర్వీకుల నుంచి 200 ఏళ్ల నుంచి ఆనవాయితీ కొనసాగుతోంది. ఈ సందర్భంగా గంధం ఊరేగింపు ద్వారా నగరంలో స్వామివారి దర్శనాన్ని చేసుకునేందుకు ప్రత్యేక అవకాశాన్ని కల్పించడం జరుగుతోందని తెలిపారు. గంధం మహోత్సవానికి సయ్యద్ షా కుస్తార్ రబ్బానీ సాహెబ్ ప్రత్యేక అతిధులుగా హాజరై ప్రత్యేక దువా ఆచరించారు. ఆయన చేతుల మీదుగా గంధం మహోత్సవాన్ని ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకునే వేడుకలలో మొహమ్మద్ ప్రవక్త జన్మదినం అత్యంత ప్రత్యేకమైనదని ఆయన కొనియాడారు. ప్రపంచానికి శాంతిని సూచించిన గొప్ప మహనీయుడు ప్రవక్త మొహమ్మద్ అని కొనియాడారు. ఆయన



ప్రపంచవ్యాప్తంగా అందరికీ ఆదర్శమని కొనియాడారు. అదేవిధంగా మరుసటి రోజు మొహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాన్ని పురస్కరించు కొని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే మిలాద్ ఉన్ నబి వేడుకలలో భాగంగా కేశ దర్శనం కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో వీక్షించేందుకు అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు. కేశ దర్శనాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మదని ఇసాక్, అడ్వకేట్ అంగడి ఇసాక్, కార్యనిర్వహకులు జిలాన్ జావిద్ అక్రమ్ ఆఫ్రిద్ రియాజ్ గౌస్ పీరా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ యూత్ అసోసియేషన్ గణేష్ శోభాయాత్ర వేడుకలు



అమరాపురం మేజర్ న్యూస్: మండల పరిధిలోని హేమావతి దిగువ ఎస్సీ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ తరపున ఘనంగా గణేష్ శోభాయాత్ర వేడుకలు నిర్వహించినట్లు , అంబేద్కర్ యూత్ యువకులు తెలిపారు. గణేశ శోభాయాత్ర వేడుకలు మహిళలు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ శోభాయాత్ర వేడుకలు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మహిళలు యువకులు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ శోభాయాత్రను ఘనంగా నిర్వహించినట్లు అంబేద్కర్ యూత్ యువకులు తెలిపారు. గణేశ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శోభయాత్ర కార్యక్రమాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భం గా స్వామివారికి అర్చకులు రంగురంగుల పూలతో అలంకరణ చేసి విశేష పూజలను నిర్వహించారు.

అనంతరం శోభయాత్ర సందర్భంగా స్వామివారి ఊరేగింపు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ జరిగింది. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు మహిళలు యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. శుభ యాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎఎస్ఐ రామాంజనేయులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## హిందూ ముస్లిమ్ ఐకమత్యానికి నిదర్శనం అన్నదానం



హిందూపురం, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో గురువారం జరిగిన వినాయక విగ్రహాల నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమంలో పలువురు దాతలతోపాటు సోదరీ భావంతో ముస్లిమ్స్ తాగునీరు కూల్డ్రింక్స్ అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం హిందూ ముస్లిమ్స్ ఐక్యతకు నిదర్శంగా నిలుస్తాయని మున్సిపల్ చైర్మన్ డి.ఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు,ఈ సందర్భంగా ముక్కిడి పేటలో(7 వ వార్డ్) ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద టిడిపి నాయకులు మహమ్మద్ భాష( హిందుస్థాన్ ఏజెన్సీ) అజ్మత్,అంబేద్కర్ సర్కిల్లో టిడిపి నాయకుడు డైమండ్ బాబా ఏర్పాటు చేసిన అన్నదాన కౌంటర్లను మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు,ముస్లిమ్స్ ఎంతో దృఢ సంకల్పంతో వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమంలో భక్తాదులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం హర్షించే దగ్గ విషయం అని చైర్మన్ పేర్కొన్నారు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సేవాస్ఫూర్తితో వినాయక నిమజ్జన కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ముస్లిమ్స్ దాతలు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పిఏ బాలాజీ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ కుమార్, జె.వి ఎస్ వేణు, పట్టణ టిడిపి కార్యదర్శి వెంకటేష్, నాయకులు అమర్నాథ్ బాచి,అంజాద్, అక్బర్, స నాఉల్లా, జంషీర్, అబూబకర్, అమాన్, సాదిక్, ఆసిఫ్, సయ్యద్ హర్షద్ , 7వార్డు నాయకులు పాల్గొన్నారు.

## పులివెందుల డీఎస్పీ కి అభినందనలు



కదిరి టౌన్, మేజర్ న్యూస్: పులివెందుల డిఎస్పి మురళి నాయక్ ను కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ బి. రాంప్రసాద్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఇటీవల డివిఎంసి సభ్యులు, డీఐజీ చేతుల మీదగా మురళి నాయక్ అవార్డు అందుకోవడం జరిగింద న్నారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేసినం దుకు అవార్డు పొందడం జరిగిందని, అవార్డు పొందిన డిఎస్పి కి అభినందనలు తెలియజేసినట్లు పేర్కొన్నారు.

## అక్రమ కేసులు ఎదుర్కొంటున్న వారికి పార్టీ అండగా ఉంటుంది : శ్రీధర్ రెడ్డి



కొత్తచెరువు, మేజర్ న్యూస్బీ మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి గురువారం కొత్తచెరువు మండలంలో పలు కుటుంబాలను పరామర్శిం చారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు నారాయణ, విజయ్, యుగంధర్, పెద్దన్న, అశోక్, విష్ణు, గణేష్, మహేష్, ఫణిశేఖర్, చెంద్రాయుడు, పాదయాత్ర శంకర్, శ్రీనివాసులు తదితరులపై తెలుగుదేశం పార్టీ అనవసరంగా అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు న్యాయపరంగా పోరాడి న్యాయం చేస్తామని, ఎలాంటి ఇబ్బం దులు వచ్చినా పార్టీ తరపున అండగా ఉంటామని ధైర్యం ఇచ్చారు. అలాగే, అనారోగ్యంతో ఉన్న నబీ రసూల్ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బీసీ సెల్ అధ్యక్షుడు వడ్డే భాస్కర్ కొత్త గృహ నిర్మాణం పూర్తి చేసుకున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు. వేములేటిపల్లి గ్రామానికి చెందిన చెరువుకోళ్ల విశ్వనాథ్ తండ్రి నాగరాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందినందుకు ఆయన కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.






# నేటితరం ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాత ఓబులేసు...

## - 1961లో రాష్ట్రపతి రజిత పథకం

## - 1975లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నిక...

## - ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తున్న పత్తి విద్యాసంస్థలు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : బావి భారత పౌరుల నిర్మాణంలో గురువులది క్రియాశీలక పాత్ర. విద్యార్థులకు క్రమశిక్షణ అలవరించి, ఉన్నత విద్యాబుద్ధులు నేర్పించి వారు జీవితంలో స్థిరపడేలా చేయడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిది. అలా ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన నాటి బుక్కపట్నం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు ఓబులేసు నేటితరం ఉపాధ్యాయులకు స్ఫూర్తి ప్రదాత. ఆయన ప్రస్థానాన్ని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఓసారి మననం చేసుకుందాం. శ్రీ శంకర ఓబులేసు అనంతపురంజిల్లా బుక్కపట్నం ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు. 30 సంవత్సరాలు ప్రాథమిక విద్యారంగంలో ఈయన చేసిన విశిష్ట సేవను భారత ప్రభుత్వము గుర్తించి 1975 జాతీయ బహుమతికి ఎన్నిక చేసింది. 1961 లో రాష్ట్రపతి (సెన్సస్) రజతపతకము వీరికి లభించింది. పాఠశాల మధ్యాహ్న భోజన పథకమును బాగా నిర్వ హించినందుకు 1965-66లో రాష్ట్ర విద్యాశాఖ మెరిట్ సర్టిఫికెట్ పొంది ఉన్నారు. 1974 లో జిల్లా స్థాయిలో ఆదర్శ ఉపాధ్యాయుడుగా గుర్తింపు పొంది, సన్మానం అందుకున్నారు. 1975 లో రాష్ట్రస్థాయి ఆదర్శ ఉపాధ్యాయుడుగా గుర్తించబడి, నవంబరు 19 న రాష్ర ప్రభుత్వంనుంచి నగదు బహుమతి అందుకున్నారు. ఆయన స్ఫూర్తితో స్థాపించిన పత్తి విద్యాసంస్థలను చైర్మన్ ( ఏపీ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్) పత్తి చంద్రశేఖర్, కరస్పాండెంట్ పత్తి హేమావతి సమర్థవంతంగా నడిపిస్తూ ఎంతోమంది బడుగు బలహీన దళిత గిరిజన మైనార్టీ వర్గాల పేద విద్యార్థులకు విద్యను అందిస్తున్నారు. మాస్టారు ఓబులేసు మా తాత కావడం ఎంతో గర్వకారణం అని పత్తి చంద్రశేఖర్ పేర్కొంటూ ఆయన సేవలను కొనియాడారు.

# గ్రామ పంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించండి

## -ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించిన జడ్పీ సీఈవో శివశంకర్



రాప్తాడు మేజర్ న్యూస్ :గ్రామపంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని జిల్లా పరిషత్ సీఈవో శివశంకర్ ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి సూచించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయాన్ని జిల్లా పరిషత్ సీఈవో శివశంకర్ ఆకస్మికంగా పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎంపీడీవో విజయలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా ఉపాధి హామీ రికార్డులను పరిశీలించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు వహించాలని గ్రామీణ ప్రాంత ప్రజలకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలన్నారు గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే మెరుగైన సేవలు అందించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# సొంత నిధులతో కంపచెట్లు తొలగించిన ఎంపీటీసీ

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: మండలంలోని తమ్మేపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డుకిరువైపులా వీపుగా పెరిగిన కంప చెట్లను స్థానిక ఎంపీటీసీ తలారి గంగాధర్ సొంత నిధులతో గ్రామస్తుల విన్నపం మెరుకు తొలగించారు.. రాత్రి వేళల్లో చీకటి కాగానే ద్విచక్ర వాహనాలు ఎక్కువ తిరుగుతుం డడంతో ద్విచక్ర వాహనదారులు కంపు చెట్లపై వలన తీవ్ర గాయాలు పాలైన ఘటనలు చాలా ఎక్కువ ఉన్నట్లు ఎంపిటిసి తెలిపారు.. ప్రమాదాలు నివారించడానికి సహకారంగా కంపచెట్లను జెసిపి ద్వారా తొలగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తలారి గంగాధర్ ను తమ్మేపల్లి గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డీలర్ చన్న వీర, తమ్మేపల్లి గోపాల్ జయరాం పాల్గొన్నారు.




# హిందూపురంలో కొనసాగుతున్న గణేష్ నిమజ్జనం

## - గణేష్ నిమజ్జనం భక్తాదులకు విరివిగా అన్న ప్రసాదాల పంపిణీ







హిందూపురం, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలో ఆగస్టు 27 న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరిం చుకొని ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాల నిమజ్జనం కార్యక్రమం గురువారం అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. గడిచిన తొమ్మిది రోజులుగా దాదాపుగా 200 పైగా గణేశ్ విగ్రహాలు ఏర్పాటు చేసి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించి పూజలందుకున్న గణేశుని నిమజ్జనం కార్యక్రమం గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు నిమజ్జనంలో నిమగ్నమయ్యారు. ఇదివరలో ముద్దిరెడ్డిపల్లి, చౌడేశ్వరి కాలనీ, శ్రీకంతపురం, సడ్లపల్లి,మోతకుపల్లి, సింగిరెడ్డిపల్లి తదిత ప్రాంతాలలో ఏర్పాటు చేసిన విగ్రహాలు గడచిన మూడు రోజుల నుండి నిమజ్జనం కార్యక్రమాలు నిర్వహించారు.9 వ రోజు పట్టణములో ఏర్పాటు చేసిన అన్ని విగ్రహాలను పట్టణ పురవీధుల గుండా ఊరేగించి చివరగా గుడ్డం కోనేరులో నిమజ్జనం కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి చర్యలు చేపట్టారు.బందోబస్తు విధులలో అడిషనల్ ఎస్పీ 1,డిఎస్పీలు 5 మంది, సిఐలు 33, ఎస్సైలు 63 మంది, ఎఎస్సై మరియు హెడ్ కానిస్టేబుల్స్ 170 మంది , పోలీసు కానిస్టేబుల్స్ 316, ఏపీఎస్పీ ప్లటూన్ లు 4, ఎఆర్ సెక్షన్లు, మహిళా పోలీసులు 49 మంది , హోంగార్డులు 210 మంది , స్పెషల్ పార్టీ పోలీసులు మొత్తం 1000 మంది పోలీసులు మోహరించారు. ఎవరికీ అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నిమజ్జన ప్రక్రియ సంతోషంగా జరుపుకొన్నారు.ఇక భాక్తాధులకు వివిధ సేవా సంస్థలు, వ్యాపార సముదాయాలు సభ్యులు, వివిగా అన్న ప్రసాదాలు, త్రాగు నీరు పంపిణీ చేశారు. గణేష్ నిమజ్జన కార్యక్రమాల్లో పట్టణ భక్తులతో పాటు హిందూపురం సమీప గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

### విరివిగా అన్న ప్రసాదాల పంపిణీ

హిందూపురం పట్టణంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా గురువారం హిందూపురం అక్షయపాత్ర సంస్థ తరపున సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో భక్తాదులకు విరివిగా అన్నప్రసాదాలు త్రాగునీరు పంపిణీ చేశారు. 50 క్వింటాళ్ల బియ్యం,2 టన్నుల తర్కారి,1 టన్ను రీఫండ్ నూనె,1 టన్ను మసాలదినుసలతో వండిన అన్న ప్రసాదాలు అందించారు. గురువారం మధ్యాహ్నం నుండి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున చేతల మీదుగా ప్రసాదాలు ప్రారంభించారు. ఎప్పటికప్పుడు వండుతూ వుంటున్న ప్రసాదాలు రాత్రి రెండు గంటల వరకు భక్తాదులకు పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు చారుకీర్తి తెలిపారు. ఈ ప్రసాదాలు 45 వేల మంది భక్తులకు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. బందోబస్తులో నిమగ్నమైన పోలీసు సిబ్బందికి,మున్సిపల్ సిబ్బందికి, రెవెన్యూ డిపార్ట్మెంట్ ఉద్యోగస్తులకు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం భోజన సదుపాయం ఏర్పాట్లు చేసామని నిర్వాహకులు తెలిపారు. ఇదే తరహాలో గణేష్ నిమజ్జనంలో గత 32 ఏళ్లుగా అన్న ప్రసాదాలు పంపిణీ చేస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. అన్న ప్రసాదాలు పంపిణీ కార్యక్రమంలో చారుకీర్తి,బాబులాల్, మిశ్రమల్, నాగేంద్ర, ప్రకాష్, మదన్, మాధవ్, నితిన్,బాలసుబ్రమణ్యం, బాలాజీ, సప్తగిరి జ్యువలర్స్ గోపి, ఈశ్వరప్ప, ముదిరెడ్డిపల్లి బాలకృష్ణ తది తర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.అలాగే ఎస్ఎల్వీ బిల్డింగ్ వ్యాపార సముదాయ భవనంలోని వ్యాపారస్తులు గణేష్ నిమజ్జనం సందర్భంగా నాలుగు రకాల తీపి వంటకాలతో కూడిన అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శివసాయి అనిమల్ మెడికల్స్ యాజమాన్యం కుళ్లాయమ్మ, సూర్యనారాయణ, కృష్ణ (కిట్టు) కృపాకర్ రెడ్డి,నామాల రవి, బద్రి, ప్రజీత్,నరసింహులు, రెడిమెడ్ లక్ష్మి నారాయణ, క్రిష్ణ గార్మెంట్ నాగరాజు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల పాల్గొన్నారు.

అంతేకాకుండా రమామణి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లేపాక్షి కరణం రమానందన్ ఆధ్వర్యంలో శోభయాత్రలో పాల్గొన్న భక్తులకు అన్న ప్రసాదాల వితరణ గావించారు. బియస్టి బస్సుల యాజమాన్యం అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు.పద్మజ బిల్డింగ్ వ్యాపార సముదాయములోని వ్యాపారస్తులు కూడా భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. వీరితోపాటు మున్సిపల్ నూతన మార్కెట్ భవన సముదాయంలో గల వ్యాపారస్తులందరూ సంయుక్తంగా భక్తాదులకు వేప చెట్టు దగ్గర భక్తాదులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. ఇక బిన్న్యా మొబైల్ షాప్ ముందర మైనారిటీ నాయకుల ఆధ్యర్యంలో మునిసిపల్ చైర్మన్ రమేష్ కుమార్, చేతుల మీదుగా భాక్తాదులకు అన్న ప్రసాదాల పంపిణీ చేయడం జరిగింది. భాక్తాదులకు అన్న ప్రసాదాల పంపిణీ చేసిన వివిధ స్వచ్ఛంద సంస్థల అధినేతలను, వ్యాపారస్తులను, అన్నదాన కార్యక్రమం నిర్వాహకులను పట్టణ ప్రజలు, మేధావులు అభినందనలు తెలిపారు.

# గంధమనేని శ్రీనివాసులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కళ్యాణ్ దుర్గం శ్రీకరం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యా యు లుగా పనిచేస్తున్న గంధం నేని శ్రీనివాసులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఎంపికయ్యారు. ఈ పాఠశాలలో 1250 గా ఉన్న విద్యార్థుల సంఖ్యను క్రమంగా పెంచుతూ ఈ విద్యా సంవత్సరం 1488 సంఖ్యకు చేర్చారు. పాఠశాల పూర్వ విద్యార్థుల సహాయంతో ఐదు లక్షల రూపాయలతో వెయ్యి లీటర్ల శుద్ధి నీటి యంత్రాన్ని ఏర్పాటు చేశారు. కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అనిల్నేని సురేంద్రబాబు సౌజన్యంతో 50 లక్షల రూపాయలతో బాస్కెట్బాల్ కోర్ట్, విద్యార్థుల కొరకు యూరినల్స్ నిర్మింప చేశారు. పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల ఉన్నతికి కృషి చేస్తున్న గంధమనేని శ్రీనివాస్ కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల పలువురు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



# సన్ రైజర్స్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కు ఘన నివాళి

## విశ్రాంతి ఉపాధ్యాయులు నాగరాజు, కరస్పాండెంట్ మారెన్న లను సన్మానించిన ఉపాధ్యాయ బృందం - అదరగొట్టిన విద్యార్థుల స్పీచ్...

## ఉపాధ్యాయునిల క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన బెలుగుప్పలోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మారెన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు హాజరయ్యారు. మొదట కరస్పాండెంట్ మారెన్న, విశ్రాంతి ఉపాధ్యాయులు నాగరాజు ఉపాధ్యాయ బృందంతో కలిసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలకు దశ,దిశ నిర్దేశం చూపేవారు ఉపాధ్యాయులేనన్నారు. ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని కొనియాడారు. భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా, మొదటి ఉపరాష్ట్రపతిగా పనిచేసిన భారతీయ రాజకీయవేత్త, తత్వవేత్త, రాజనీతజ్ఞుడు అని కొనియాడారు. అతను



ఉపాధ్యాయునిగా పనిచేసిన రోజులలో తరగతి గదిలో ఉపాధ్యాయుడు అంటే ఇలా ఉండాలని, అలాగే ఉపాధ్యాయునిపై విద్యార్థులు చూపిన గురుభక్తి, తదితర విషయాలను విద్యార్థులకు సూచించారు. అలాగే ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషాలు, తదితర విషయాలపై స్పీచ్ అదరగొట్టారు. అనంతరం ఉపాధ్యాయ బృందం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు, కరస్పాండెంట్ మారెన్న లను పూలమాలలు వేసి శాలువాతో, ఘనంగా సన్మానించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషిచేసిన ఉపాధ్యాయునులను బహుమతులతో సత్కరించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు నిర్వహించిన క్రీడా పోటీలలో (మ్యూజికల్ చైర్స్) గెలుపొందిన ఉపాధ్యాయునులకు బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయునులు, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయుల నాగరాజు, కరస్పాండెంట్ మారెన్న పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




# బెలుగుప్ప మండల కేంద్రంలో టిడిపి విస్తృతస్థాయి సమావేశం

## పాల్గొన్న మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం స్థానిక టిడిపి కార్యాలయం నందు గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూమన ప్రభుత్వంలో ఉరవకొండ నియోజకవర్గలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పయ్యావుల శీనప్ప ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి గురించి ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని, అలాగే తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా బెలుగుప్ప మండల కన్వీనర్ గా పనిచేస్తున్న నరసాపురం ప్రసాద్ మూడుసార్లు ఎంపికైనందున పార్టీ అధిష్టానం సూచన మేరకు కొత్త కన్వీనర్ కు ఆశావహులు ఆరు పేర్లు వచ్చాయని, సదరు పేర్లని అధిష్టానం కు పంపించడం జరుగుతుం దని, అలాగే ఆవులన్న సింగల్ విండో కు 5మంది పేర్లను మరియు బెలుగుప్ప సింగిల్ విండో అధ్యక్షులకు 3 పేర్లను కూడా అధిష్టానం దృష్టికి పంపించడం జరిగినది. అలాగే కూటమి ప్రభుత్వం వచ్చాక సూపర్ సిక్స్ లో చెప్పిన అన్ని పథకాలు ఇవ్వడం జరిగింది. పార్టీ కార్యకర్తలు, నాయకులు "సూపర్ సిక్స్ సూపర్ హిట్" అని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. అలాగే ప్రతి బూతుకు ఇద్దరని, ఒకరు కన్వీనర్ గా, మరొకరు కో కన్వీనర్ గా, 19 పంచాయతీలకు 19మంది గ్రామాకమిటి లకు గాను 10గ్రామ కమిటీలు వేశాము అని, మిగితా 9 గ్రామాకమిటిలు కూడా తొందరగా వేయాలని సమావేశంలో మాట్లాడడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి మల్లి కార్జున ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, ఎంపీపీ పెద్దన్న, తగ్గుపర్తి రాధాకృష్ణ, ఆవులన్న రామ్మోహన్ చౌదరి, విరుపాపల్లి రాధాకృష్ణ, దుద్దేకుంట తిమ్మప్ప, మాజీ ఎంపిటిసి లక్ష్మీబాయి, కోనాపురం ప్రతాప్, అనిల్ కుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ప్రధానోపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రజలు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా, 2025 సంవత్సరంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అనంతనేని వెంకటేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలవాయి ప్రధానోపాధ్యాయులుగా ఆయన కృషి ఎనలేనిది, ఆయన కృషికి ఫలితంగా జిల్లా విద్య యంత్రాంగం 2025 జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా సిఫారసు చేయడం జరిగింది. ఈయన ప్రతిభావంతుడు, విద్యార్థులకు విద్య బుద్ధులు చెప్పడంలో అగ్రగన్యుడు, విద్యార్థి విద్యార్థుల పట్ల సత్ప్రవర్తన కలిగిన ఉపాధ్యాయులు, అలాంటి ఉపాధ్యాయులు మా పాఠశాల రావడం చేసుకున్న అదృష్టం అని, తోటి ఉపాధ్యాయులు, విద్యా కమిటీ, విద్యార్థి విద్యార్థినుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందినందుకుగాను, ఘనంగా సన్మానం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఫ్రెండ్స్ సహారా సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



## - ఈ శిబిరంలో విశేష స్పందన

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణ పరిధిలోని హజరత్ సిద్ధిఖ్ భాషా దర్గా నందు గురువారం ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి 1500 సంవత్సరాల జన్మదినాన్ని పురస్కరించుకొని మీలాద్ ఉన్ నబీ పండుగ శుభ సందర్భంగా ఫ్రెండ్స్ సహారా సొసైటీ ఆధ్వర్యంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ సహకారంతో మెగా రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాడిపత్రి పట్టణ ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, తాడిపత్రి పట్టణ ప్రభుత్వ ఖాజీ సయ్యద్ హయ్యద్ బాషా ఖాద్రి లు హాజరయ్యారు. అలాగే వారికి ఫ్రెండ్స్ సహారా సొసైటీ సభ్యులు శాలువతో ఘనంగా సత్కరించి, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అలాగే రక్త దాతలకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ శిబిరంలో 91 మంది రక్తదాతలు రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరంలో విశేష స్పందన లభించింది. అనంతరం ఫ్రెండ్స్ సహారా సభ్యులు మాట్లాడుతూ.. రక్తం దానం చేయడం వలన దాత ఆరోగ్యం మేరుగుపడడమే కాకుండా ఆపదలో ఉన్న వారికి రక్త దానం చేసి వారి ప్రాణాలను కాపాడవచ్చునన్నారు. ఎంతోమంది పేదవారికి రక్తం అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారని, అలాంటి వారికి రక్త దాన శిబిరాల ద్వారా రక్తం అందుబాటులోకి వస్తుందన్నారు. అలాగే గర్భవతులకు, తలసెమియా, సికిల్ సెల్అనిమియా, హిమోఫిలియా వంటి రోగులకు నిరంతరం రక్తం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సహారా సభ్యులు కరీముల్లా, అలీ, షోహేబ్, అజీమ్, జిలాన్, జాఫర్, జావిద్ అల్లా బకాష్, ఖాజా మరియు మత పెద్దలు కే.జీ.న్ పవర్ టూల్స్ రఫీ, దాదా, దాదు రిహాన్, మౌలా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌విజిఎం డిగ్రీ కళాశాల అధ్యాపకుడు కోనంకి శ్రీధర్ కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు...



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఎస్ వి జి ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే 1998-2001 డిగ్రీ డిగ్రీ పూర్తి చేసి, తాను చదివిన కళాశాలలోనే ఉద్యోగం చేస్తూ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు కోనంకి శ్రీధర్ ఎంపిక కావడం విశేషం. 2012 లో ఏపీపీఎస్సీ నిర్వహించిన డి ఎల్ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్ర స్థాయి లో 6వ ర్యాంక్ సాధించి 2013 జనవరి 1 వ తేదీన డీగ్రీ కళాశాల అధ్యాపకులు గా సర్వేపల్లి రాధాకృష్ణ పనిచేసిన ఆర్ట్స్ కళాశాల లో తన ఉద్యోగం ప్రస్థానం ప్రారంభం అయ్యింది. అక్కడ దాదాపు 10 సంవత్సరాల పాటు అక్కడ పని చేసి ఎంతోమంది విద్యార్థులకు బోధించి వారి మన్నలను పొందారు. ఆర్ట్స్ కళాశాల లో విద్యార్థులు కు అకాడమిక్ తో పాటు వివిధ పోటీ పరీక్షలు ( పీజీ సెట్,గ్రూప్ -2, వీఆర్వో, పంచాయితీ సెక్రటరీ, పోలీస్ కానిస్టేబుల్)కు శిక్షణ ఇచ్చారు. అంతే కాకుండా పీహెచ్డీ, గైడ్ షిప్, పిఆర్వో గాను పనిచేసి 2018 ఘనతంత్ర దినోత్సవం రోజు జి. వీర పాండ్యన్ ఆనాటి కలెక్టర్ చేతులమీదుగా బెస్ట్ ఎస్ ఎస్ పి ఓ గా గా కామెండేషన్ అవార్డు పొందారు. డా. కోనంకి శ్రీధర్ కు రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపకుడి అవార్డు రావడం పట్ల అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# భాష్యం విద్యాసంస్థలో ముందస్తు ఉపాధ్యాయుల దినోత్సవం వేడుకలు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జీసస్ నగర్ భాష్యం విద్యాసంస్థల్లో ముందస్తు ఉపాధ్యాయుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్, సిబ్బంది జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినోత్సవాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారని ప్రిన్సిపల్ బాలకృష్ణ మాట్లాడుతూ.. పిల్లలకు మొదటి గురువు తల్లి అని తర్వాత విద్యను నేర్పినటువంటి గురువులని , సమాజంలో రకరకాల వృత్తుల వారు ఉన్నారని ఆ వృత్తుల అందర్నీ తయారుచేసినది ఉపాధ్యాయులేనని ప్రతి ఒక్కరికి సక్సెస్ అవ్వాలి అంటే ఏం చేయాలో తెలిసి ఉండాలని గురువులు జ్ఞానాన్ని ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్థంగా పంచుతారని విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడమే వారి లక్ష్యంగా పెట్టుకొని విద్యార్థులను ఉన్నత శిఖరాలను చేరుకునేలా చేస్తారని ఒక దేశం వెనుకబడింది అని అంటే ఆ దేశంలో విద్యావంతులు తగ్గిపోయారు అని అర్థం.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులను అనుకరించి హాస్యం పండించారు. కార్యక్రమంలో చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్, రాయలసీమ సీఈవో అనిల్ కుమార్, అనంతపురం జిల్లా జడివో రవివర్మ, ఉపాధ్యాయులను పుష్పగుచ్ఛనిచ్చి శాలువాతో సన్మానించారు. ,ప్రిన్సిపల్ బాలకృష్ణ ,హెచ్ఎమ్ షకీలా బేగం, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, పిల్లలు , పాల్గొన్నారు . కార్యక్రమంలో ఉపాధ్యాయులకు ఉపాధ్యాయేతర బృందానికి విద్యార్థులు పుష్పగుచ్చాన్ని అందించి శాలువాతో సన్మానించారు.

# జక్కలవడికిలో సంచార చికిత్స



**కనేకల్, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని జక్కల వడికి గ్రామం నందు గురువారం సంచార చికిత్స నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సంచార చికిత్స కార్యక్రమం చేపట్టిందని, ప్రతి నెల మొదటి గురువారం, మూడవ శుక్రవారం రోజుల్లో ఎస్.సీ.పి.లు నిర్వహిస్తున్నామని వైద్యాధిరిణి డాక్టర్ మల్లేశ్వరి తెలిపారు. హాజరైన గర్భవతులకు, మధుమేహం, బీపి రోగులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వైద్యాధికారిణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.హెచ్.ఏ(ఎం), ఎం.ఎల్.హెచ్.పీ. రాజేశ్వరి, ఏఎన్ఎం ఇందిరా, ఆశా వర్కర్స్ మాదేవి, లక్ష్మి పాల్గొన్నారు. గర్భిణీ స్త్రీలకు, గ్రామీణ రోగులకు ఉచితంగా చికిత్సను అందించారు. గర్భిణీల ఆరోగ్యం, పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, అవసరమైన మందులు, పంపిణీ చేశారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలు పొందారు. గ్రామీణులకు ఈలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని స్థానికులు తెలిపారు.

# తాడిపత్రి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా భూమా రాగిణి



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా టీడీపీ పార్టీకి చెందిన భూమా రాగిణి ని నియమిస్తూ గురువారం రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా భూమా రాగిణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధన్యవాదాలు తెలిపారు. అలాగే నా మీద నమ్మకం ఉంచి పదవి రావడానికి కారణం అయిన ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.